RNI NO. TELTEL/2022/83470

manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి



2 లో

కావేరీ జలాలపై పట్టింపు లేని స్టాలిన్

బిజెపి ఎంపి అభ్యర్థి తమిళిసై విమర్శలు



2 లో

మెట్రో సమయాల్లో ఎలాంటి మార్పు లేదు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :238 | ఆదివారం 19 మే 2024 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



## 4 నెలల్లో 1,300 ఫోన్ల ట్యాపింగ్!

హైదరాబాద్,మనసాక్షి:

ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు లోతుల్లోకి వెళు న్నకొద్దీ విస్మయకర కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దందా సుదీర్ఘకాలంగా సాగినా ఇటీవలి శాసనసభ ఎన్నికల సమయంలో తార స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. గతేడాది ఆగస్టు నుంచి నవంబరు చివరి వరకు నాలుగు నెలల కాలంలోనే 1,300 ఫోన్లను ట్యాప్ చేసినట్లు వెల్లడైంది. అంటే రోజుకు సగటున పదికిపైగా ఫోన్లపై నిఘా ఉంచినట్లు తేలింది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా రహస్యంగా సాగిన ఈ దందాను నవంబరు నెలాఖరున ముగించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు.





2 లో

## భూ వివాదంలో... మాజీమంత్రి మల్లారెడ్డి

మంత్రి మరో 15మంది మధ్య తగవు

భూమి తమదంటే తమదని వాదులాట

కోర్టు తీర్పు తమకే అనుకూలమన్న 15మంది

ఫెన్సింగ్ తొలగించేందుకు

మల్లారెడ్డి అనుచరుల యత్నం

ఉద్రిక్తత నేపథ్యంలో మల్లారెడ్డిని

అదుపులోకి తీసుకున్న పోలీసులు



2 లో

## చినుకు పడితే రంగురాళ్ల వేట



### మేడిగడ్డ ఘటనలో బాధ్యులపై...

# క్రిమినల్ చర్యలు

మంత్రి ఉత్తమ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఎన్డీఎస్ఏ నివేదికపై సుదీర్ఘ చర్చ

బాధ్యులపై క్రిమినల్ చర్యలకు వెనకాడొద్దని స్పష్టీకరణ

వచ్చే వారంలో ప్రాజెక్టు వద్దకు సీఎం

**హైదరాబాద్:,మనసాక్షి:** 'మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో పునరుద్ధరణ పనులను నిర్మాణ సంస్థే చేయాల్సి ఉండగా ఎందుకు చేయడం లేదు? పని పూర్తి కాకుండానే సర్టిఫికెట్ ఇచ్చిన ఇంజినీర్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'పని పూర్తయితే, నిర్మాణ సంస్థ గడువు పొడిగించాలని ఎందుకు కోరింది? నీటిపారుదల శాఖ ఎందుకు పొడిగించింది? నిర్మాణ సంస్థపైన, బాధ్యులైన ఇంజినీర్లపైన ఎందుకు చర్యలు తీసుకోలేదు? మొత్తం రికార్డులన్నీ పరిగణనలోకి తీసుకొని నిర్మాణ సంస్థతోనే పని చేయించాలి' అని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి రాక శనివారం మంత్రివర్గ సమావేశం వాయిదా పడగా... మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ(ఎన్డీఎస్ఏ) ఇచ్చిన మధ్యంతర నివేదిక, వర్షాకాలంలోగా చేయాలని సూచించిన పనుల గురించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఆ సమయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారు.

'మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో పునరుద్ధరణ పనులను నిర్మాణ సంస్థే చేయాల్సి ఉండగా ఎందుకు చేయడం లేదు? పని పూర్తి కాకుండానే సర్టిఫికెట్ ఇచ్చిన ఇంజినీర్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## తెలంగాణకు కావాల్సింది ప్రశ్నించే గొంతుకలు



హైదరాబాద్:,మనసాక్షి:
తెలంగాణ ప్రజలకు ప్రస్తుతం కావాల్సింది ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని, అధికార గొంతులు, ధిక్కార స్వరాలు కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. 'వరంగల్‌ఖమ్మంనల్లగొండ' శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాల్సిందిగా 'ఎక్స్'లో కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. వరంగల్ జిల్లాలోని మారుమూల గ్రామానికి చెందిన ఏనుగుల రాకేశ్‌రెడ్డి సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి ఉన్నత విద్యను చదివాడన్నారు. ప్రజా సేవ లక్ష్యంగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రాకేశ్‌రెడ్డి.. వాగ్ధాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని కలిగిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఆర్థిక సంబంధమైన అంశాలపై రాకేశ్‌రెడ్డి పలు పుస్తకాలు కూడా రాశాడని కేటీఆర్ చెప్పారు. పోటీ పరీక్షలకు సన్నద్ధులయ్యే విద్యార్థులు, సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ, హనుమకొండలో మెగా జాబ్ మేళాలు నిర్వహించారన్నారు. విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలు, హక్కులపై రాకేశ్‌రెడ్డి గళం విప్పారని తెలిపారు. ప్రశ్నించే తత్వం, లోతైన విషయ పరిజ్ఞానం ఉన్నందునే రాకేశ్‌రెడ్డిని శాసనమండలి పట్టభద్రుల కోటా ఉపఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించినట్లు కేటీఆర్ చెప్పారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి..**

వరంగల్‌నల్లగొండఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొంటారు. ఆదివారం ఉదయం 11 గంటలకు భువనగిరి నియోజకవర్గంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగే సమావేశంలో పాల్గొని అక్కడి ఓటర్లతో మాట్లాడనున్నారు.

అలాగే మధ్యా హ్నం 12 గంటలకు ఆలేరు నియోజవర్గంలోని ఎమ్మడి నరసింహారెడ్డి గార్డెన్స్‌లో జరిగే సమావేశంలో పాల్గొని ఓటర్లు, నాయకులతో కేటీఆర్ సమావేశం అవుతారు.

# టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు

90.18శాతం బాలికల ఉత్తీర్ణత

ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు,

75.85శాతం బాలికల ఉత్తీర్ణత

ర్యాంకులను ఎగురేసుకు పోయిన ఏపి విద్యార్థులు



2 లో

## బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

అప్పడే మనవైపు కన్నెత్తి చూడాలంటే ఆలోచిస్తారు

అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం

అధికారం కోసం కాంగ్రెస్ ఆచరణసాధ్యం కాని హామీలు

అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం

పదేళ్లలో మా లక్ష్యం ఎంత బలంగా ఉందో చాటాం

అంబాలా, ముంబై ప్రచారంలో ప్రధాని మోడీ



2 లో

## ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ



2 లో

బుల్‌డోజర్లు మావద్ద అయితే లేవు

రెగ్గొట్టేవారిపై

ఇసి చర్యలు తీసుకోవాలి

ఇండియా కూటమి

చట్టబద్ధంగా పాలిస్తుంది

ముంబైలో ఉమ్మడి మీడియా సమావేశంలో ఖర్గే

# టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్:,మనసాక్షి:** టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రికల్చర్ , ఫార్మ విభాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఏపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు.టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య – శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష – కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి – విజయనగరం,10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజినీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక ఎంసెట్ ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.

# కావేరీ జలాలపై పట్టింపు లేని స్టాలిన్

**చెన్నై:,మనసాక్షి:** రాష్ట్రంలో దశాబ్దాలుటా డీఎంకేకు వంతపాడుతుంటే కాంగ్రెస్ ఎలా అభివృద్ధి చెందగలదని, తెలంగాణా మాజీ గవర్నర్, సౌత్ చెన్నై లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ప్రశ్నించారు. ఏ పార్టీ అయినా స్వశక్తితో ఎదగాలని, ఇతర పార్టీల దయాదాక్షిణ్యాల పై ఎదగకూడదని హితవు పలికారు. శనివారం ఆమె వేలూరు జిల్లా స్వర్ణాలయ సందర్శనకు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కావేరి డెల్టా జిల్లాలకు 2.5 టీఎంసీల కావేరి జలాలు విడుదల చేయాలని కావేరి నిర్వాహక మండలి కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలిచ్చినా ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇండియా కూటమిలోనే డీఎంకే, కాంగ్రెస్ పార్టీలున్నాయని, అలాంటప్పుడు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి స్టాలిన్ కావేరి జలాల కోసం ఎందుకు ఒత్తిడి చేయలేకపోతున్నారో తనకు అర్థం కావడం లేదని తమిళిసై అన్నారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వ్యాపారాలు జోరుగా జరుగుతున్నా డీఎంకే ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆమె ఆరోపించారు.

# భూ వివాదంలో... మాజీమంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్:,మనసాక్షి:** మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని ఆ 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో నెలకొన్న భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేశారని.. దాన్ని తొలగించాలని తన అనుచరులను ఆదేశించారు. తనది, తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అయితే, మల్లారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు బారికేడ్లు, ఫెన్సింగ్ లను తొలగిస్తుండగా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి సద్దిచెప్పేందుకు యత్నించారు. వివాదంలో ఉన్న భూమిలో ఘర్షణకు దిగొద్దని పోలీసులు మల్లారెడ్డి సహా, మరో వర్గానికి సద్దిచెప్పారు. అయితే, తన భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసులతో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. 'నాపై కేసు పెడితే పెట్టుకోండి. నా స్థలాన్ని నేను కాపాడుకుంటా' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్ తొలగించారు. కాగా, గతంలో ఈ భూమి తమదేనంటూ 15 మంది వచ్చారు. 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామని.. కోర్టు తీర్పు కూడా తమకు అనుకూలంగా వచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి అనుచరులు తమను బెదిరిస్తున్నారని 15 మంది ఆరోపిస్తున్నారు. అయితే, ఈ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరు వర్గాలకు సూచించారు. 14 ఏళ్ల కిందటే తాము ఈ ప్రాపర్టీ తీసుకున్నామని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. '2 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి అన్నీ డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే, ఇదే సర్వే నెంబర్ లో తమకు భూమి ఉందంటూ కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారు. 8 ఏళ్ల నుంచి కోర్టులో కేసు నడుస్తుంది. వారు 4 ఎకరాల 26 గుంటలు ఉన్నాయని చెబుతున్నారని.. డాక్యుమెంట్లు ఉంటే సర్వే చేయించుకోమని చెప్పాం. అయినా దౌర్జన్యంగా రాత్రికి రాత్రే మా భూమిలో షెడ్లు కూలగొట్టి ల్యాండ్ కబ్జా చేసేందుకు యత్నించారు. రౌడీలను పెట్టి దౌర్జన్యం చేయాలని చూస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మా భూమిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాం. అన్నీ డాక్యుమెంట్లు చెక్ చేసుకోవాలని చెప్పాం. దీనిపై కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేస్తాం.' అని మల్లారెడ్డి చెప్పారు. అయితే భూ వివాదానికి సంబంధించి మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు భారీగా చేరుకోగా.. పోలీసులు వారిని నిలువరించారు.

# చినుకు పడితే రంగురాళ్ల వేట

**కర్నూలు:,మనసాక్షి:** చినుకు పడిందంటే రైతులకే కాదు.. మరికొందరికి కూడా ఆనందమే. అక్కడి ప్రజలు వరుణుడి కరుణ కోసం రైతుల కంటే ఎక్కువగా ఎదురు చూస్తూ ఉంటారు. వరుణుడి రాక తమ జీవితాల్లో వెలుగును తీసుకొస్తుందని ఆశగా ఆకాశం వంక ఎదురు చూస్తూ ఉంటారు. చినుకు పడితే ఇక వారంతా రంగురాళ్ల వేటలో పడతారు. కర్నూలు జిల్లాతో పాటు దాని పరిసర ప్రాంత ప్రజలు. వారికి ఏమవసరం అంటే.. వజ్రాల దొరుకుతాయని ఓ నమ్మకం. గతంలోనూ ఇలా దొరికిన సందర్భాలు కోకొల్లలు. రెండు రోజులుగా తొలకరి జల్లులు కురవడంతో ఇక్కడి ప్రజలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. వెంటనే కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరికి వెళ్లి వజ్రాల అన్వేషణను ప్రారంభించారు.

# మెట్రో సమయాల్లో ఎలాంటి మార్పు లేదు

## స్పష్టం చేసిన మైదరాబాద్ మెట్రో అధికారం



**హైదరాబాద్:,మనసాక్షి:** ప్రయాణికుల రద్దీ కారణంగా హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేశారంటూ వస్తోన్న వార్తలను మెట్రో అధికారులు ఖండించారు. మెట్రో రాకపోకల్లో ఎలాంటి మార్పు లేదని.. ఎప్పటిలానే ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకే సేవలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం రాత్రి 11:45 గంటల వరకు, అలాగే, ప్రతి సోమవారం ఉదయం 5:30 గంటల నుంచే రైళ్ల రాకపోకలపై పరిశీలన మాత్రమే జరిగిందని.. ఇంకా ఆ టైమింగ్స్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల రద్దీ, రైళ్లు, ట్రాక్ నిర్వహణ వంటి వాటిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మెట్రో రైళ్ల టైమింగ్స్ విషయంలో ప్రయాణికులెవరూ అయోమయానికి గురి కావొద్దని, యథావిధిగా నిర్దిష్ట సమయానికే రాకపోకలు ఉంటాయని స్పష్టత ఇచ్చారు. కాగా, మెట్రో టైమింగ్స్ మారాయని.. ప్రతిరోజూ రాత్రి 11:45 గంటల వరకూ చివరి రైలు అందుబాటులో ఉంటుందని.. అలాగే ప్రతి సోమవారం ఉదయం 5:30 గంటలకే మెట్రై రాకపోకలు ప్రారంభం కానున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రచారంపై అధికారులు క్లారిటీ ఇచ్చారు.

# బలమైన ప్రభుత్వంతోనే శతృదేశాలకు వణుకు



**అంబాలా/ముంబై:,మనసాక్షి:** కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ శనివారంనాడు ప్రసంగించారు. ఆరో విడత ఎన్నికల్లో భాగంగా హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరుగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే, శత్రువులు మనపై ఏది చేయడానికైనా ముందు వందసార్లు ఆలోచిస్తారు. పాకిస్థాన్ 70 ఏళ్ల నుంచి భారతదేశానికి ఇక్కట్లపాలు చేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులు ఉన్నాయి. ఇవాళ వాళ్ల చేతుల్లో భిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వం అనేది ఉంటే శత్రువులు వణుకుతారని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను ప్రస్తావిస్తూ, అక్కడి పరిస్థితిని బలహీన ప్రభుత్వం ఉంటే మార్చగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళ్లు ఆందోళనతో ఉండేవారనీ, ఈరోజు పదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయని చెప్పారు. బలమైన మోదీ ప్రభుత్వం 370వ అధికరణ అనే గోడను కూల్చేసిందని, కశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడడానికి మరో 17 రోజులే ఉన్నాయని, నాలుగు విడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులను ప్రజలు చిత్తుచేశారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని, దేశవ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ప్రజల కలలు పండించడమే తన రిజల్యూషన్ అని, అదే తన గ్యారెంటీ అని మోదీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా రేయింబవళ్లు పనిచేస్తానని, వికసిత్ భారత్‌కు పేదలు, యువకులు, మహిళలు, రైతులు నాలుగు మూల స్తంభాలని చెప్పారు. నా దేశం, నా హిందుస్థాన్ బలపడాలనే ఆలోచనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టం చేస్తానని అన్నారు. ఇకపోతే తరవాత మహారాష్ట్రలో పర్యటించారు. కాంగ్రెస్ చెబుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే భారత్ దివాళా తీయడం ఖాయమని ప్రధాని మోదీ విమర్శించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ముంబయిలో పర్యటించారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ముంబయికి నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని మావోయిస్టుతో పోల్చిన ఆయన.. దాన్ని అమలు చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పతానావస్థకు చేరుతుందని చివరకు భారత్ దివాళా తీస్తుందని విమర్శించారు. మనుగడే కష్టంగా మారిన కాంగ్రెస్ ఇష్టానుసారంగా హామీలు ఇస్తోంది. దేవాలయాల్లో బంగారం, మహిళల మెడలో మంగళసూత్రాలపై ఆ పార్టీ కన్ను పడింది. 50 శాతం వారసత్వ పన్ను విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ప్రజల ఆస్తిని ఎక్స్ రే తీసి, ఓట్ జిహాద్ గురించి మాట్లాడే వారి ఓటు బ్యాంకుకు అప్పగిస్తోంది. పది సంవత్సరాల పాలనాకాలానికి సంబంధించిన రిపోర్ట్ కార్డు, 25 సంవత్సరాల దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం నా వద్ద ఉన్న ప్రణాళికలు ఒక వైపు, పదుల సంఖ్యలో ప్రధాని అభ్యర్థులు ఉన్న ఇండియా కూటమి మరో వైపు నిలబడ్డాం. ప్రజలు ఎటు వైపు ఉండాలో ఇప్పటికే తేల్చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దైనా అతి కష్టంతో కూడుకున్న పనులు. వాటిని మా హయాంలో పూర్తి చేయగలిగాం. ఇవన్నీ మీ విలువైన ఓటుని సరైన నాయకత్వానికి అప్పగించడం వల్లే అయ్యాయి. మరోసారి బీజేపీ సర్కార్‌ని ఆశీర్వదించండని ప్రధాని మోదీ ఓటర్లను కోరారు.

# ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ




**ముంబై:,మనసాక్షి:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. విపక్ష 'ఇండియా'కి ఓటు వేసి గెలిపిస్తే రామాలయంపై బుల్డోజర్ నడిపిస్తుందంటూ పదేపదే ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీపీ-ఎస్‌పీ నేత శరద్ పవార్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేతో కలిసి ముంబైలో శనివారంనాడు నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే పాల్గొన్నారు. ఇప్పటి వరకూ మాదగ్గర బుల్డోజర్లు లేవు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. ప్రధానమంత్రే స్వయంగా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ ప్రకారం అన్నింటినీ పరిరక్షిస్తాం. మేము రాజ్యాంగాన్ని అనుసరిస్తాం అని ఖర్గే స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిజమైన పార్టీకి బదులు బీజేపీకి మద్దతిస్తున్న వర్గాలకు ఎన్నికల కమిషన్ గుర్తులను కేటాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. నయవంచన, కుట్రలతో మహారాష్ట్రలో చట్టవిరుద్ధంగా 'మహాయుతి' ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రే స్వయంగా దీనికి మద్దతిచ్చారని, మహారాష్ట్రలో ర్యాలీలు కూడా తీశారని అన్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తుంటారని ఆరోపించారు. నిజమైన పార్టీల నుంచి గుర్తులు లాక్కుని బీజేపీకి మద్దతిచ్చే పార్టీలకు వాటిని కేటాయించడం వంటి నిర్ణయాలన్నీ మోదీ ఆదేశాల మీదే జరుగుతున్నాయన్నారు. మహారాష్ట్రలో 'ఇండియా' కూటమి పనితీరుపై ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 48 సీట్లలో 46 సీట్లు తమ కూటమి గెలుచుకుంటుందని, ప్రజలే స్వయంగా ఈ విషయం చెబుతున్నారని అన్నారు. తమ కూటమి బీజేపీని ఓడించి గరిష్టంగా సీట్లు గెలుచుకోవడం ఖాయమని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఎన్నికల డైనమిక్స్‌పై అడిగిన ఒక ప్రశ్నకు ఖర్గే సమాధాన మిస్తూ, ఢిల్లీలో రెండు పార్టీలు బీజేపికి వ్యతిరేకంగా కలిసి పనిచేస్తున్నాయని, పంజాబ్‌లో వేర్వేరుగా పోటీలో ఉన్నాయని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యం. బీజేపీని ఓడించడానికి ఏమి చేయాలో అది చేస్తాం అని ఖర్గే తెలిపారు. లోక్‌సభ ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్రలోని 6 నియోజకవర్గాల్లో మే 20న పోలింగ్ జరుగనుంది. ధులే, దిండోరి, నాసిక్, కల్యాణ్, పాల్ఘర్, భివాండీ, థానే నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి.

# ఎన్నికల ప్రచారం కోసమే పోటీకి దూరం

**న్యూఢిల్లీ:,మనసాక్షి:** ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంపైనే తాను ప్రధానంగా దృష్టి కేంద్రీకరించానని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. అందువల్లే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను, సోదరుడు రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో దిగితే బీజేపీ లాభ పడుతుందని అభిప్రాయపడ్డారు అయితే అమేఠీ, రాయ్‌బరేలీని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వదులుకోదని ఈ సందర్భంగా ప్రియాంక పేర్కొన్నారు. శనివారం న్యూఢిల్లీలో ప్రియాంక గాంధీ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మీరు.. ఈ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదంటూ అడిగిన ప్రశ్నకు ప్రియాంక గాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు.గత పక్షం రోజులుగా రాయ్‌బరేలీలో తాను ప్రచారం చేస్తున్నానని తెలిపారు. అలాగే రాయ్‌బరేలీతో గాంధీ ప్యామిలీకి గతం నుంచి సంబంధాలు ఉన్నాయని.. అవి కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. తాము రాయ్‌బరేలీ నుంచి విజయం సాధించకపోయినా.. తాము ఇక్కడికి వస్తామని.., ప్రజలను కలుస్తామని.. వారితో మమేకమవుతాని ఈ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు సైతం తమపై అంత నమ్మకముందన్నారు.కేరళలోని వాయ్‌నాడ్ నుంచే కాకుండా గాంధీ ఫ్యామిలీకి కంచుకోట రాయ్‌బరేలీ నుంచి సైతం రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో నిలిచారని ఈ సందర్భంగా ప్రియాంక గుర్తు చేశారు. రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి తన తల్లి సోనియాగాంధీ దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. అయితే ఈ ఏడాది తొలినాళ్లలో ఆమె రాజ్యసభకు వెళ్లారని వివరించారు. తాను రాయ్‌బరేలీలో, రాహుల్ అమేఠీలో 15 రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే.. దేశవ్యాప్తంగా పార్టీ తరఫున ప్రచారాన్ని ఎవరు నిర్వహిస్తారని ప్రియాంక ఈ సందర్భంగా ప్రశ్నించారు. అయితే తాను ఎన్నికల్లో పోటీ చేయడంపైన కానీ.. పార్లమెంటేరియన్ కావడంపై కానీ ఆలోచన లేదన్నారు. కానీ పార్టీ తనకు ఏ పని చేయమంటే.. ఆ పని చేసేందుకు తాను సిద్ధమని ప్రియాంక గాంధీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు భావిస్తే.. అ క్రమంలో ఎన్నికల బరిలో దిగుతానని ప్రియాంక స్పష్టం చేశారు. మరోవైపు ప్రియాంక గాంధీ ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని అర్థమైందని.. అందుకే ఆమె ఎన్నికల బరిలో దిగలేదంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా ఆమె ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఏమి బీజేపీ చెప్పినట్లు నడుచుకోవడం లేదని.. బీజేపీ విమర్శలను ఖండించారు. ఇక అమేఠీని రాహుల్ గాంధీ వదిలి.. రాయ్ బరేలీని ఎంచుకోవడంపై బీజేపీ చేస్తున్న విమర్శలను ప్రియాంక తిప్పికొట్టారు. 2014లో ప్రధాని మోదీ గుజరాత్‌లోని వడోదరలో పోటీ చేశారని గుర్తు చేశారు. అనంతరం ఆయన వారణాసి నుంచే ఎన్నికల బరిలో నిలుస్తున్నారని తెలిపారు.

# సిఎం రేవంత్‌తో ముగ్గురు బిజెపి ఎమ్మెల్యేల భేటీ

## రైతు సమస్యలు, ధాన్యం కొనుగోళ్లపై వినతిపత్రం అందచేత



**హైదరాబాద్:,మనసాక్షి:** తెలంగాణ రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్న బీజేపీ నేతలు హఠాత్తుగా సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఈసీ పర్మిషన్ వస్తే మంత్రి వర్గ సమావేశం నిర్వహించాలనుకున్న రేవంత్ రెడ్డి సచివాలయంలోనే ఉన్నారు. అయితే హఠాత్తుగా ఆయనను కలిసేందుకు బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పైడి రాకేష్ రెడ్డిలు వచ్చారు. వారితో రేవంత్ రెడ్డి అరగంటపాటు సమావేశం అయ్యారు. రైతు సమస్యలు అదేవిధంగా ధాన్యం కొనుగోలుపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని బీజేపీ నేతలు ప్రకటించారు. ఈ మేరకు వారు సమర్పించిన వినతి పత్రాన్ని మీడియాకు రిలీజ్ చేశారు. ముఖ్యమంత్రితో ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు భేటీ కావడంతో బీజేపీలోనూ చర్చనీయాంశం అయింది. మామూలుగా అయితే వినతి పత్రం ఇవ్వడానికి ముఖ్యమంత్రిని కలిసేందుకు బీజేపీ శాసనసభాపక్షం మొత్తం కలిసి వెళ్తుంది. ప్రత్యేకంగా ముగ్గురు వెళ్లే అవకాశం ఉండదు. అయితే ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు ఏ ఉద్దేశంతో వెళ్లారన్నదానిపైనా బీజేపీలో చర్చ జరుగుతోంది. బీజేపీ శాసనసభాపక్షం నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎన్నికల ముందు వరకూ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. నిర్మల్ నియోజకవర్గం నుంచి ఆయన కాంగ్రెస్ తరపునే పోటీ చేయాల్సి ఉంది. కానీ ఎన్నికలకు ఆరు నెలల ముందట బీజేపీలో చేరి ఆ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. ఇటీవల కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. ఆయనపై కీలక ఆరోపణలు చేశారు. మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ లోకి వస్తానని తనతో చెప్పారని కానీ తాను పట్టించుకోలేదన్నారు. రామారావుపటేల్ కూడా కాంగ్రెస్ నేతనే. ఆయన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరి గెలిచారు. పైడి రాకేష్ రెడ్డి వ్యాపారవేత్తగా పేరు గడించి బీజేపీలో చేరారు. ఆర్మూర్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. వీరు ముగ్గురికీ బీజేపీతో అంతంతమాత్రంగానే అనుబంధం ఉండటం.. ప్రత్యేకంగా సీఎం రేవంత్ ను కలవడంతో గుసగుసలు ప్రారంభమయ్యాయి.

అయితే ఎమ్మెల్యేలు ఏ పార్టీ వారన్నది సమస్య కాదని.. ఎవరు అడిగినా అపాయింట్ మెంట్ ఇస్తానని రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించారు. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. రేవంత్ రెడ్డిని కలిశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం.

## తీన్మార్ మల్లన్న ని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్.



**మంగపేట మే 18, మన సాక్షి ప్రతినిధి**

మంగపేట మండల కేంద్రములో విలేకరుల సమావేశం లో నరేందర్ మాట్లాడుతూ. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లా ల పట్టుబద్రుల ఎన్నికలల్లో ఈనెల 27 జరిగే ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని మండల యువతను పట్టభద్రులను మంగపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ కోరారు. యువత పట్టభద్రులు విద్యవేత్తలు ఆలోచన చేయలన్నరు గ్రామ గ్రామన యూత్ కాంగ్రెస్ గ్రామ యువత ముందుకు రావలని పిలిపునిచ్చారు. ప్రజల కొరకు ప్రతీక్షణం ఆలోచించే మన మల్లన్నకు తోడుగా ఉండాలని కోరారు. మల్లన్న లాంటి విద్యావేత్త మేధావి సమాజానికి చాలా అవసరమని విద్య పట్ల విద్యార్థుల సమస్యల పట్ల నిరుద్యోగుల సమస్యలపైన ఉద్యోగ సంఘాల మేలు కొరకు కొట్లాడే సమర్థుడు మల్లన్న అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

కార్యక్రమములో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్, ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందాం, బూర్గుల సతీష్, కస్స ముకుందం, బిల్లాటి నరేష్, బేత వెంకటేష్, మల్యాల నరేష్, బంటు విశ్వనాదం, కృష్ణ మూర్తి, బేత శ్రీను, బత్తుల అరవింద్, చెట్టుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల విలువ పెంపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి..!



## - రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం జిల్లా అధ్యక్షుడు రాజలింగం

**దుబ్బాక, మే 18, మనసాక్షి :**

భూముల విలువను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిద్దిపేట రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం జిల్లా అధ్యక్షుడు రాజలింగం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రియల్ ఎస్టేట్ సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు... ఇప్పటికే నత్తనడకలా సాగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం భూముల విలువ పెంచడంతో పూర్తిగా డీలా అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి విలువ లో 7.5శాతం రిజిస్ట్రేషన్ వాల్యూ ఉంటుందని, భూమి విలువ పెరగడం ద్వారా రిజిస్ట్రేషన్ వాల్యూ పెరుగుతుందన్నారు. దీనివల్ల భూముల అమ్మకాలు కొనుగోలు పూర్తిగా నిలిచిపోయి తమ జీవితాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పునర్ అలోచించి 7.5శాతం ఉన్న రిజిస్ట్రేషన్ చార్జీలను మూడు శాతానికి తగ్గించి భూముల విలువలను అలాగే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులమంతా కలిసి ఆందోళన చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, రంగయ్య, కార్యదర్శి దరిపల్లి శ్రీనివాస్, చిన్నా, సభ్యులు నర్సింలు, బాలయ్య, ముగిలి శ్రీనివాస్, చింతల యాదగిరి, అడప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ముత్యాల తలంబ్రాలు పంపిణీ

తలంబ్రాలు అందుకున్న జగదేవపూర్ గ్రామస్తులు



**గజ్వేల్,మే,18,మనసాక్షి**

భద్రాచలం దేవస్థానం వారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి 100 కిలోల ముత్యాల తలంబ్రాలు ఆందించారు.శనివారం నాడు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వందలాది భక్తులకు భద్రాచల ముత్యాల తలంబ్రాల పవిత్రత గురించి తెలియజేసి అందించారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కళ్యాణానికి జగదేవపూర్ గ్రామంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 150 కిలోల గోటి తలంబ్రాలు అందించామన్నారు.ఈ గోటి తలంబ్రాలలో పాల్గొన్న భక్తులందరికి రామకోటి సంస్థ అందించనున్నాదని తెలిపారు.రామకోటి సంస్థ గత 25 సంవత్సరాల నుండి చేస్తున్న సేవలను గుర్తించి అందించినవే ఈ ముత్యాల తలంబ్రాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిగుళ్లపల్లి వెంకటేశం,చంద్ర శేఖర్,కుకుటం కొండలు, మరిపడిగే వెంకటేశం,పెద్ది శంకర్,మరిపడిగే రామకిష్ట, మహిళలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బుల్కాపూర్ లో చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**శంకర్‌పల్లి: మే 18: (మన సాక్షి):**



చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ హాభిబుల్లాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం పట్టణ పరిధి బుల్కాపూర్ వార్డు శివారులో గల రైల్వే ట్రాక్ పక్కన ఓ గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎవరైనా గుర్తించినట్లయితే 8712663466, 8712663462 ఈ ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# మాడ్గులలో ఘనంగా వాసవీ మాత జయంతి ఉత్సవాలు.



**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, మే 18: మన సాక్షి :**

మాడ్గుల మండల కేంద్రంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వాసవి మాత అమ్మవారి జయంతీ ని పురస్కరించుకొని మండల ఆర్యవైశ్యులు, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు వాసవి మాత చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ సురేష్ గుప్తా, సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలిశెట్టి వేణుగోపాల్, సరస్వతి, చంద జంగయ్య, హైమావతి,ఆలంపల్లి చెన్నయ్య, వరలక్ష్మి, పూరే శ్రీనివాసులు, పోలిశెట్టి జంగయ్య, కందుకూరి యాదయ్య,గార్లపాటి నరేష్, తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా నిల్వ ఉన్న రేషన్ బియ్యం సీజ్..

**దుబ్బాక, మే 18, మనసాక్షి :**



అక్రమంగా నిల్వ ఉంచిన 40 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టుకున్న ఘటన దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చీకోడ్ గ్రామంలో చోటుచేసుకుంది. పెద్ద చీకోడ్ గ్రామంలో అయితే గురుపాదం అనే వ్యక్తి ఇంటిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం డంపు చేశాడని సమాచారంతో సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, దుబ్బాక పోలీసులతో కలిసి పట్టుకున్నారు. దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# నేడు పేటలో ఎస్ ఎస్ కే సమాజ్ మిషన్ ఉద్దాన్ సదస్సు.

**నారాయణపేట టౌన్, మే 18 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 19న (ఆదివారం) సహస్త్రార్జున క్షత్రియ సమాజ్ (ఎస్ ఎస్ కే)ఆధ్వర్యంలో పేదరికం,నిరక్షరాస్యత ,నిర్మూలన పై మిషన్ ఉద్దాన్ సదస్సు నిర్వహిస్తున్నట్లు నారాయణపేట దూల్ పెట్, మడి ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షులు నారాయణరావు,విఠల్ రావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎస్ ఎస్ కే సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ రవీందర్ పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర ,జిల్లా పదధికారులు,గ్రామ సమాజ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొని ఇట్టి సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# క్రికెట్ టోర్నమెంటులో మోత్కూరు గెలుపు.



**దోమ మండలం, మే 18.మనసాక్షి**

దోమ మండలంలోని మోత్కూరు గ్రామం క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంది గండేడ్ మండలంలో సాలార్ నగర్ లోని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో రంగారెడ్డి పల్లి పై మోత్కూరు గ్రామం తలపడింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నా మోత్కూర్ 8 ఓవర్లలో 84 పరుగులు చేసింది. తర్వాత ఫిల్లింగ్ లోకి దిగిన మోత్కుర్ రంగారెడ్డి పల్లిమీద 22 పరుగుల తేడాతో మోత్కూరు విజయం సాధించింది.

# పట్టభద్రులకు పోల్ స్లిప్పులు పంపిణీ

**నేలకొండపల్లి, మే 18 మన సాక్షి:**




వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక నిర్వహణ కు అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నెల 27న పోలింగ్ జరుగుతుండటంతో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో ఆయా పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ వో లకు పోల్ స్లిప్పులను పంపిణీ చేశారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో 3,081 మంది ఓటర్లు ఉన్నారు. వీరికి బీఎల్ వో లు ఇంటికి వెళ్లి స్లిప్పులు పంపిణీ చేస్తున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ గౌరీశంకర్ పరిశీలించారు. నాలుగు కేంద్రాలలో ఏర్పాట్లు ను పరిశీలించారు. పోలింగ్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద -ఓటర్ల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని కూడ. ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, నేలకొండపల్లి పంచాయతీ కార్యదర్శి దేవేందర్, బీఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి మహోత్సవాలు



**కూకట్ పల్లి, మే 18 (మన సాక్షి ):**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఆరాధన మహోత్సవాలకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఒట్టిముక్కల వెంకటేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ మహోత్సవాలను స్థానిక నాయకులు మానేపల్లి గోపిచారి, బండోజు నరసింహ చారి, ఎ.ఎస్.ఆర్ రమేష్ చారి, కమ్మరి రామకృష్ణ చారిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, సందీప్ ముదిరాజ్, వెంకట్ నాయక్, షౌకత్ అలీ మున్నా, నవీన్ రెడ్డి, అనిల్ యాదవ్, నాగేషగౌడ్, పోశెట్టిగౌడ్, ఫారూఖ్, బాబునాయక్, పదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ



**చిన్న గూడూరు మే 18 మన సాక్షి**

అకాల వర్షాలతో గొర్లకు, బర్లకు, పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు సంరక్షణ శాఖ అధికారి జేడీ సుధాకర్ అధికారులకు సూచించారు. శనివారం ఆయన చిన్నగూడూరు మండల కేంద్రంలోని పశువైద్యశాలని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాలంగా కురిసిన వర్షాలకు నీరు నిలిచిన వరి కోయాల మేత మేసిన గొర్లకు చిటుకు వ్యాధి , బర్లకు గొంతు వాపు , సొల్లు వ్యాధి , పశువులకు జబ్బ వాపు వ్యాధి వచ్చే అవకాశం ఉందని ఈ మూడు వ్యాధులు ప్రబలకుండా వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచి ముందస్తు చర్యలు చేపట్టేలా అధికారులను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. గతంలో మండల కేంద్రంలోని గ్రామాల్లో పశు వులకు ఇలాంటి వ్యాధులు ఏ గ్రామంలో ఎక్కువ ఉన్నాయన్న సమాచార రికార్డులను పరిశీలించడం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలోని పశువైద్యాలలో త్వరలో ప్రత్యేక క్యాంప్ ద్వారా పశువుల పేడ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి లక్ష్మి ,అసిస్టెంట్ బక్క తదితరులు పాల్గొన్నారు.

%ళి9:27ాపీ, 5/18/2024ః ం91 96669 24232:

# ఎప్సెట్ సత్తా చాటిన ఖేడ్ ఆణిముత్యం

**కంగ్టి, మే 18, మన సాక్షి :-**





సంగారెడ్డి జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఎప్సెట్ (ఎంసెట్) ఫలితాల్లో నారాయణఖేడ్ పట్టణానికి చెందిన అన్నలదేశి రామకృష్ణ 1139 ర్యాంకుతో సత్తా చాటాడు. షెట్కార్ శ్రీకర్ 8544 ర్యాంకుతో సత్తా చాటాడు.ఈ మేరకు వారు మాట్లాడుతూ తన తల్లిదండ్రులకు ప్రోత్సాహం, లెక్చరర్ల కృషితో మంచి ర్యాంకు సాధించామని బిటెక్ కంప్లీట్ చేసి, సాఫ్ట్వేర్ ఫీల్డ్ లో మంచి పొజిషన్ చేరుకోవడమే తమ జీవిత లక్ష్యమని తెలిపారు. కాగా రామకృష్ణ, షెట్కార్ శ్రీకర్ లను ఖేడ్ పట్టణ వాసులు విద్యావంతులు ప్రత్యేక అభినందించారు.

# జూన్ 8న జాతీయ లోక్ అదాలత్

**నారాయణపేట టౌన్, మే 18 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు లో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్ లో జూన్ 8న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలు జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా , పరిష్కారం పొందేలా చూడాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు సూచించారు. రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో కేసులను పరిష్కారం చెయ్యాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్ కంపోండబుల్, సైబర్ క్రైమ్స్ , హిట్ అండ్ రన్ కేసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల నారాయణపేట టౌన్, రూరల్, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ఎక్సైజ్ నారాయణపేట, కోస్గి, మరికల్, ధన్వాడ, మక్తల్, కృష్ణ, ఇతర స్టేషన్ లలో ఈపెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నాయని ఎక్సయిజ్ శాఖలో ఏవైనా పెండింగ్ కేసులు ఉంటే క్లియర్ చేయాలన్నారు. అన్ని కలిపి 6500 వేల కేసులను టార్గెట్ గా న్యాయమూర్తి నిర్దేశించారు. ఈ సందర్భంగా జిల్లా డి ఎస్ పి లింగయ్య మాట్లాడుతూ జూన్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90% వరకు రాజిమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జ్ జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి, జిల్లాకు చెందిన సి. ఐ లు, అన్ని పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వంలో సీబీఎస్ఈ పై శిక్షణ

**మదనపల్లి,మే 18, మన సాక్షి:**



కురబలకోటలోని అంగళ్లు దగ్గరున్న విశ్వం స్కూల్ సీ.బీ.ఎస్.ఈ. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. సీ.బీ.ఎస్.ఈ. ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రతి సంవత్సరం 50 గంటల శిక్షణ పొందవలెను. ఇందులో భాగంగా సీ.బీ.ఎస్.ఈ. విజయవాడ వారు విశ్వం స్కూల్ కు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిపేందుకు అవకాశం ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యా బోధనలో కృత్రిమ మేధస్సు ఎలా ఉపయోగిస్తారో తెలుసుకున్నారు. మరియు వారి బోధనలో సాంకేతికతను ఉపయోగించుకొని విద్యాబోధనను ఆధునీకరించుకుంటారు. ఈ విధానం వల్ల విద్యార్థులలో అవగాహన శక్తి పెంపొందుతుంది. ఈ శిక్షణా కార్యక్రమం రూపారాణి, గౌరీ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వం స్కూల్ ఉపాధ్యాయులు,దీక్షా హై స్కూల్, వశిష్ట స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం విశ్వం పాఠశాలల్లో జరుపుటకు అనుమతించిన సీ.బీ.ఎస్.ఈ. విజయవాడ వారికి విశ్వం యాజమాన్యం ఎం . ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ రోజ్లిన్ ప్రియా ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ ఇచ్చిన రూపారాణి, గౌరీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శిక్షణ పొందిన ఉపాధ్యాయులందరూ నేర్చుకున్న విషయాలను తరగతిగదిలో అమలు చేయాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం




**అర్వపల్లి,మే 18,మన సాక్షి:**

నల్గొండ, ఖమ్మం ,వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు కన్నట్లపల్లి ఉప్పలయ్య అన్నారు.శనివారం నాగారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, హాజరవుతారని అన్నారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని టీఆర్ఎస్ పట్టబద్రులు అందరు కూడా రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, గుండ గాని అంబయ్య, చిల్లర చంద్రమౌళి, కిరణ్ కుమార్, నరసింహారెడ్డి, చిప్పలపల్లి సోమయ్య, మహేందర్, అనంతుల సత్తయ్య, యాదగిరి, మురళి పద్మయ చిరంజీవి శేఖర్ ప్రేమయ్య, పాల్గొన్నారు.

# ఇటుక బట్టిల్లో మగ్గుతున్న బాల్యం ?



## బాల్యానికి భరోసా ఏది?

**ధర్మపురి మే 18,మన సాక్షి**

జాతిని సవాలు చేస్తున్న బాలకార్మిక సమస్య ఇంకనూ కొనసాగుతూనే ఉంది.ఎన్ని ప్రభుత్వాలు మారినా బాలల హక్కుల పై ఎన్ని చట్టాలు చేసినా బాల్యానికి భరోసా కలగడం లేదు. దీనికి ఉదాహరణే ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలు. గ్రామంలో ఇప్పటికే పదుల సంఖ్యలో ఇటుక బట్టిలు నిర్వహిస్తున్న,వాటి నుండి వెలువడే పొగ వల్ల పర్యావరణం దెబ్బ తినడానికి ఇటుక బట్టీలు కూడా కొంత కారణమవుతున్నాయి, ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు,అలాగే యజమానులు,మాత్రం వారి స్వార్థం కోసం చిన్న పిల్లల చేత పని చేయిస్తున్నారు.శనివారం మన సాక్షి మీడియా ప్రతినిది దృష్టికి విషయం రావడంతో ఫోటో కోసం క్షేత్ర స్థాయికి వెళ్లి ఫోటో తీయగా ఎందుకు ఫోటోలు తీస్తున్నారని ఎదురు ప్రశ్నించడం కోసమెరుపు, ప్రభుత్వ నిబంధనలు చిన్న పిల్లల చేత పని చేయించవద్దని చెబుతున్నా ఇటుక బట్టి నిర్వాహకులు మాత్రం చిన్నారుల తో పనిచేయిస్తూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు.ఇప్పటికైనా అధికారులు చిన్నారులను పని లో పెట్టకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలని,ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా వాసవిమాత జయంతి వేడుక



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే18,(మన సాక్షి)**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా అర్చనలు అభిషేకాలు కుంకుమ పూజలు వేద పండితుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చౌడారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాంగేమ్ శ్రీనివాస్, కోశాధికారి మేడి శివ, అక్షంతల లక్ష్మీనారాయణ నూనె అంజనేయులు, ర్యాగల్ల వెంకటేశ్వర్లు గాదె మనోహర్, సోమ అశ్విన్ కుమార్, డాక్టర్ పల్లికొండ శ్రీనివాస్, కంటాల భూమయ్య ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో నేటి నుండి ఉచిత ధ్యాన-యోగ శిక్షణ

**దుబ్బాక, మే 18, మనసాక్షి :**

దుబ్బాక పట్టణంలో శ్రీ సత్య సాయి ధ్యాన మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు 19 ఆదివారం నుండి ఈనెల 25 వరకు ఉచిత ధ్యాన-యోగా శిక్షణ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు నక్క పరశు రాములు, కాల్వ సత్యనారాయణలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ... యోగా చేయడంతో ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, బరువు తగ్గించుకోవచ్చని, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత ఉంటుందన్నారు. నేటి నుంచి పది రోజులపాటు దుబ్బాక పట్టణంలోని గాయత్రి వివేకానంద విద్యాలయంలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉదయం 5 గంటల నుండి 7 వరకు, సాయంత్రం 6 గంటల నుండి 8 వరకు రంజిత్ గురూజీ చే ధ్యాన- యోగా, పిల్లల పెంపకం- పెద్దల బాధ్యత, వ్యక్తిగత వికాసం పై శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కోర్టు సిబ్బందికి వాటర్ డిస్పెన్సర్ల బహుకరణ.



**నారాయణపేట టౌన్, మే 18 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లా కోర్టు సిబ్బందికి ఇద్దరు న్యాయవాదులు వాటర్ స్పెన్సర్ లను శనివారం జిల్లా కోర్టులో అందించారు.దివంగత హైకోర్టు న్యాయవాది నాగార్జున రెడ్డి జ్ఞాపకార్థం న్యాయవాది కరుణాకర్ రెడ్డి,ప్రముఖ న్యాయవాది రఘువీర్ యాదవ తన తల్లి దివంగత గొల్ల యశోదమ్మ జ్ఞాపకార్తం వాటర్ డి స్పెన్సర్లను సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాస్ ద్వారా కోర్టు సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా కోర్టు సిబ్బందికి మంచి నీటిని అందించేందుకు సహకరించిన న్యాయవాదులు కరుణాకర్ రెడ్డి,రఘువీర్ యాదవ్ లను సీనియర్ సివిల్ జడ్జి బి. శ్రీనివాస్ అభినందించారు.

# దుబ్బాక ఐటిఐ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**దుబ్బాక, మే 18, మనసాక్షి:**

దుబ్బాక ప్రభుత్వ ఐటీఐలో అడ్మి షన్లు ప్రారంభమైనవని దుబ్బాక ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ... దుబ్బాక ఐటీఐ కళాశాలలో రెండు ట్రేడ్ ల లో రెండు సంవత్సరాల కోర్స్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి టాటా గ్రూప్ వారి సౌజన్యంతో కొత్త గ్రూప్ లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఆసక్తి కల విద్యార్థులు ఆన్ లైన్ లో ఈ నెల 16 వ తేదీ నుండి జూన్ 10 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మిగతా వివరాలకు 9542258788 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

# నీలం మధు ముదిరాజ్ గెలవాలని పూజలు

**శంకర్‌పల్లి: మే 18: (మన సాక్షి)**



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలవాలని శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేవెళ్ల లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాస్ మాట్లాడుతూ నీలం మధు ముదిరాజ్ ప్రజల దీవెనలతో ఎంపీగా గెలవాలని స్వామివారిని కోరుకున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో సైదులు గౌడ్, అభిషేక్ గౌడ్, మల్లేశం చారి, రాజు, శ్రీహరి, వీరేశం, సంతోష్, ప్రవీణ్ చారి, మల్లేష్ చారి, శ్రీనివాస్ ఉన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభంతో కాలనీవాసుల హర్షం

**నాచారం,మే18,మన సాక్షి**



నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీ పోచమ్మ దేవాలయం సమీపంలోని రోడ్డు నిర్మాణ పనులు గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయాయి. దీని వల్ల కాలనివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయంపై మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఉన్నత అధికారులను పలు మార్లు కలసి ఈ సమస్య వేగంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావటంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసారు. ప్రజా సమస్యలపై సంప్రదించి విన్నవించుకున్నవెంటనే స్పందించిన సంభంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు రోడ్డు పనుల కోసం కృషి గోపాల్ గౌడ్ కు కాలని వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి యాదగిరి, నారాయణ్ రెడ్డి, కాలని వాసులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి జాతరకు కెసిఆర్ ని ఆహ్వానం

**గజ్వేల్,మే,18,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొట్యాల గ్రామంలో గ్రామ ప్రజలు ఎంతో ప్రసిద్ధిగాంచిన మల్లన్న స్వామి ఉత్సవాలు ఈనెల 20వ తేదీన నిర్వహించనున్నారు.మల్లన్న స్వామి జాతర ఉత్సవాలకు గులాబీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను విచ్చేయవలసినదిగా కొట్యాల తాజా మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ గ్రామస్తులతో కలిసి మర్కుక్ మండలం ఎరవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.మల్లన్న స్వామి జాతరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు.ములుగు మండలంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన మల్లన్న స్వామి జాతరకు భారీ ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, కొట్యాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి పిచ్చయ్య మృతి

**సూర్యాపేట,మే18,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా కేంద్రం 30వ వార్డుకు చెందిన విశ్రాంత నల్గొండ కో ఆపరేటివ్ బ్యాంక్ ఏఎస్ఎం పొడకంటి పిచ్చయ్య (75)అనారోగ్యంతో శనివారం తెల్లవారు జామున ఆయన నివాసంలో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మరణవార్త విన్న పలువురు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు, పేదల కు బ్యాంక్ ఉద్యోగిగా అనేక సేవలు అందించారని, అలాగే రిటైర్డ్ అయినా తర్వాత విశ్వ కర్మ సంక్షేమ సేవా సమితి స్థాపన సభ్యులుగా ఉండి అలుపెరగని సేవలు చేశారని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు శ్రీధరాచారి, లక్ష్మణా చారి, సలేంద్రాచారి, పరిపూర్ణాచారి, బ్రహ్మాచారి, సోమాచారి, పాండు రంగా చారి, భాస్కరా చారి, దిలీప్ కుమార్ వార్డు సభ్యులు బడుగుల శ్రీనివాస్ యాదవ్, ఆర్ రుక్మారావు, బొమ్మగాని శ్రీనివాస్, డి సైదిరెడ్డి, గురుమాజీ,పలువురు నాయకులు ఉన్నారు.

# ఆవు దూడల లోడ్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

**- సీఐ నరసింహులు**

**దేవరకొండ,మే 18,మన సాక్షి :**



దేవరకొండ మండలంలో శుక్రవారం రాత్రి తెల్లవారుజామున 3 గంటల సమయంలో పడమటిపల్లి గ్రామం వద్ద ఒక లారిలో 52 ఆవు దూడల లోడుతో ఉన్న టీఎస్ 07 యు ఎన్ 4239 వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తుండగా సమయంలో కొండభీమనపల్లి శివారులో ఇరువర్గాలు పరస్పరం గొడవ పడుతుండగా, పోలీసులను చూసి తప్పించుకున్నారు.రెండు గ్రూపులుగా ఏర్పడి, ఒక గ్రూపు ఎస్.శేఖర్ గౌడ్, మరికొందరు కాఫ్స్ లోడెడ్ వెహికిల్‌కు చెందిన వారు కాగా, మరో గ్రూప్ ఆర్.కృష్ణ, మరికొందరు అని తెలిపారు. ఆర్/ఓ హైదరాబాద్, సంబంధిత యజమానికి మొత్తాన్ని డిమాండ్ చేసినట్లు విచారణలో తెలిపారు. వారు కర్రలు,రాడ్లతో ఒకరితో ఒకరు వాగ్వాదానికి దిగారు, వారిలో ఆర్. కృష్ణ అనే వ్యక్తికి రక్తస్రావం జరిగింది. ఒక కారు పై దాడి చేయడం జరిగింది. సిఐ నరసింహులు రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# రైతులకు విత్తనాలు సబ్సిడీ పై అందించాలి.

**నేలకొండపల్లి, మే 18 మన సాక్షి :**



రైతులకు అన్ని రకాల విత్తనాలను సబ్సీడీ పై అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ నాయకులు కాశిబోయిన అయోధ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు....వర్షాలు కురుస్తున్నందున్న జూన్ నెల మొదటి వారంలోనే రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల ను మోసం చేసేందుకు వివిధ రకాల విత్తనాలను అంటగట్టకుండా దుకాణాలలో అధికారులు తనీఖీలు చేపట్టాలని కోరారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కూలీలకు రావాల్సిన పెఒండింగ్ వేతనాలు ను వెంటనే అందించాలని అన్నారు. ఉపాధి పనులు రైతుల పొలాలలో పనులు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. దీని వలన రైతులకు ఎంతో ప్రయోజనం -చేకూరుతుందని అన్నారు. ఆకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు..

# తెలంగాణ ఎప్ సెట్ ఫలితాల్లో కె.ఎల్.ఎన్ ప్రభంజనం



**మిర్యాలగూడ , మే 18, మన సాక్షి :**

తెలంగాణ ఎప్ సెట్ 2024 ఫలితాల్లో మిర్యాలగూడ కు చెందిన కె ఎల్ ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంక్ లు సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. బి.అద్విత్ కృష్ణ 275 ర్యాంక్, ఎన్.సమీర్ 1278 ర్యాంక్, డి.అరవింద్3547 ర్యాంక్, పి..సంజన 4305 ర్యాంక్, ఆర్ . అనిత 8448 ర్యాంక్, శ్రుతి కీర్తన 10690 ర్యాంక్ , జె.రేణుక 14085 ర్యాంక్, జి.జ్యోతి 16212, ఆర్.శ్రవణ్ కుమార్ 17865ర్యాంక్, సిహెచ్ పవన్ కుమార్ 17865 ర్యాంక్ లు సాధించి జిల్లా లోనే అగ్ర స్థానం లో నిలిచారు. ఇంకా 30 వేల లోపు 30 మంది విద్యార్థులు ఉన్నారు అని కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్స్ పి ఎల్ ఎన్ రెడ్డి , హనుమంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, చైతన్య లు అభినందించారు.

## ప్రమాదం అంచున వందల ఏళ్లనాటి మహా వృక్షం

**రామసముద్రం,మే 18,మన సాక్షి:**



రామసముద్రం మండలం పెద్దకురపల్లె పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామం సమీపంలో మారెమ్మ ఆలయం దగ్గర వందల ఏళ్లనాటి చింత చెట్టు కులడానికి సిద్ధంగా ఉన్నది ఎప్పుడూ రద్దీగా పలు వాహనాలు మదనపల్లి నుండి రామసముద్రం మీదుగా వెళుతుంటాయి. వారం కిందట చిన్న గాలి వానకు కొమ్మలు రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. ఆవేళలో వాహనాలు. ప్రజలురాలేదు వచ్చి ఉంటే తీవ్రనష్టం కలిగేది. అధికారులు స్పందించి వెంటనే ఆవృక్షాన్ని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి

**- జిల్లా ఎస్పి రాహూల్ హెగ్డే**

**సూర్యాపేట,మే 18,మన సాక్షి:**



వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉమ్మడి జిల్లాలో శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలనీ జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ప్రకటనలో కోరారు . పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనల పరిధి దాటకుండా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని వారి ప్రసంగాలలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని అన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇండ్ల గోడలపై రాతలు రాయటం, హోర్డింగులు ఏర్పాటు చేయడం వంటివి చేయవద్దని చెప్పారు . సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్ట్ లు పెట్టరాదని,ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే సి- విజిల్ యాప్ ద్వారా పిర్యాదు చేయవచ్చనీ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మధ్యవేలుకు సిరా గుర్తు

**- కలెక్టర్ ఎస్ వెంకట్రావు**

**సూర్యాపేట,మే 18,మన సాక్షి:**

రాష్ట్రంలో ఈ నెల 13 న లోక్ సభ ఎన్నికలు నిర్వహించడం వలన ఓటరుకి ఎడమ చేతి చూపుడు వేలు పై ఇదివరకే ఇన్ డిలేబుల్ ఇంక్ పెట్టడం జరిగిందని ,మరల ఈ నెల 27 న జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్నందున ఆ ఎన్నికలలో పాల్గొనే పట్టభద్రులు పార్లమెంటు ఎన్నికలలో ఓటు వేసి ఉన్నట్లయితే అట్టివారికి చూపుడువేలు బదులుగా మధ్య వేలుకి ఇండెలిబుల్ ఇంకు సిరా గుర్తు పెట్టాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి 49కే ప్రకారం వేలు నియమం మిస్ అయినట్లయితే 1961 వర్తింపజేయడం జరుగుతుందని. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.ప్రొసీడింగ్ అధికారి లేదా పోలింగ్ అధికారి ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అప్పుడు ఓటరు యొక్క ఎడమ చూపుడు వేలుని పరిశీలించి ఇంకును పెట్టాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజేశ్వరపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతుల ఆందోళన.

**. నేలకొండపల్లి, మే 18 తెలుగు ప్రభ :**



విద్యుత్ సమస్య ను చెప్పేందుకు రాజేశ్వరపురం విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళ్లితే రైతును అవమానించారని... శనివారం రైతులు సబ్ స్టేషన్ ప్రధాన గేట్ ను మూసివేసి ఆందోళన చేశారు. రైతుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మోటాపురం గ్రామానికి చెందిన రైతు బాగం మురళీ శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ కు వెల్లారు. తమ విద్యుత్ లైన్ కు అధికంగా కనెక్షన్ లు ఇవ్వటం వలన తీవ్ర సమస్యలు ఏర్పడుతున్నాయని... కొత్త కనెక్షన్లు ఇవ్వద్దని ఏఈ బాలాజీ ని కోరారు., ఒక వేళ కొత్త కనెక్షన్ లు ఇవ్వాలని అనుకుంటే కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయాలని కోరారు. ఈ క్రమంలో ఏఈ నా విధులు మీరే చెబుతారా అని రైతును ప్రశ్నించారు. దీంతో ఇరువురు మధ్య వివాదం జరిగింది. దీంతో ఆఫీస్ నుంచి బయటకు వెళిపో అన్నారని రైతు మురళీఆవేదన వ్యక్తం చేశారు. అవమానం తో సబ్ స్టేషన్ ప్రధాన గేట్ ను మూసివేసి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన రైతులు కార్యాలయం కు చేరుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని రైతుల తో చర్చించటంతో ఆందోళన ను విరమించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు...ఏఈ తీరు పై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయం పై రాజేశ్వరపురం ఏఈబాలాజీ ని వివరణ కోరగా... తాను రైతులను ఎవరిని అవమానించలేదని పేర్కొన్నారు. వ్యక్తిగత పంచాయతీ వలన ఇతర రైతులకు కనెక్షన్ ఇవ్వద్దని రైతు చెప్పారు. కాగా మా విధులు కూడ మీరే చెబుతారా అని ప్రశ్నించాను తప్ప ఎవరిని అవమానించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలల పనులలో నాణ్యత పాటించాలి.

**నారాయణపేట టౌన్, మే 18 మనసాక్షి :-**



జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కొనసాగుతున్న మౌలిక వసతుల నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తిచేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు తెరిచే నాటికి మౌలిక వసతుల అభివృద్ధి నిర్మాణ పనులు ఒక్కటీ కూడా పెండింగ్ లో ఉండరాదని తెలిపారు. జిల్లాలోని దామరగిద్ద, నారాయణపేట, ఊట్కూర్, మక్తల్, మాగనూరు, కృష్ణ ,ధన్వాడ, మరికల్, నర్వ కోస్గి, మద్దూర్ మండలాలలోని పాఠశాలల్లో కొనసాగుతున్న నిర్మాణ పనుల వివరాలను ఆయా మండలాల ఏఈలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్లక్ష్యం చేయవద్దని, నెలాఖరు నాటికి పాఠశాలలో అన్ని వసతులు కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనుల ఫోటోలను ఎంపీడీవో గ్రూపులో పెట్టాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ సేవలు మందగించాయని, ఇక నుంచి గ్రామాలలో పరిశుభ్ర వాతావరణం కనిపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రధాన రహదారులకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నాయని, నెలలో మూడుసార్లు ప్రధాన రహదారులను శుభ్రపరచాలని సూచించారు. ముఖ్యంగా ఊట్కూర్ నుంచి మక్తల్, నారాయణపేట నుంచి మరికల్ వెళ్ళే ప్రధాన రహదారులకు ఇరువైపులా పరిశుభ్రత చర్యలను చేపట్టాలన్నారు. ధన్వాడ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి కి పక్కన ఉన్న పెద్ద డ్రైనేజీలోని మురుగును జేసిబితో తొలగింప చేయాలన్నారు. పెద్ద కాలువ పక్కన గల దుకాణదారులు వ్యర్థాలను కాలువలో వేస్తున్నారని, ఇకపై కాల్వలో వ్యాపారులు వ్యర్థాలు వేయకుండా నోటీసులు ఇవ్వాలని, ప్లాస్టిక్ కవర్లను విక్రయించే వ్యాపారులకు జరిమానాలు విధించాలని ఆదేశించారు. స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ లో ఏమేమి పనులు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో గ్రామాలన్నింటిలో పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరచాలన్నారు. ఆయా మండలాల ఎంపీడీవోలు గ్రామాలను సందర్శించి పారిశుద్ధ్య సేవలను పర్యవేక్షించాలన్నారు. పారిశుద్ధ సేవలకు సంబంధించిన ఫోటోలను కూడా గ్రూపులో పెట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా డ్రైనేజీ నిర్మాణాలు అత్యవసరమైతే వాటికి సంబంధించిన ఎస్టిమేట్లు తయారుచేసి తనకు పంపించాలని కోరారు. ఈ వారంలో బేసిక్ శానిటేషన్ పూర్తి చేయాలన్నారు. మండల కేంద్రాలలో వారాంతపు సంతలు నిర్వహించే టెండర్ దారులే సంత అనంతరం ఆ స్థలాన్ని శుభ్రం చేయించే విధంగా అగ్రిమెంట్ తయారుచేసి వారాంతపు సంత టెండర్లను అప్పగించాలన్నారు. గ్రామాలలో తడి పొడి చెత్త నిర్వహణను సక్రమంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి అనిత, డిఆర్డిఓ రాజేశ్వరి, డీఈఓ అబ్దుల్ ఘని, పి ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, విద్యాశాఖ ఎస్ ఎం ఓ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఏఈలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేత

**సూర్యాపేట,మే 18,మన సాక్షి:**



**గోపాలపురం కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

**53,234 మంది విద్యార్థులకు రెండు జతలు**

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. శనివారం సూర్యాపేట జమ్మిగడ్డ లో గల గోపాలపురం కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.జూన్ 5వ తేదీ కల్లా ప్రతి విద్యార్థికి ఒక జత అందజేస్తున్నట్లు కలెక్టర్ కలెక్టర్ పేర్కొన్నారు.ఇక్కడ 2255 మంది పిల్లలకు యూనిఫార్మ్ కుట్టి అందజేయనున్నట్లు ఏపీ డి రామ్ సురేష్ కలెక్టర్ కు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ఏర్పాటు చేసిందనీఅన్నారు.అలాగే ఎస్ హెచ్ జి మహిళల ద్వారా నే స్కూల్ యూనిఫామ్స్ కుట్టించి ప్రభుత్వ పాఠశాలలకు సప్లై చేయడం జరుగుతుందని, దీనివల్ల మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం మహిళా స్వయం శక్తి ద్వారా పిల్లల యొక్క యూనిఫార్మ్ ను కుట్టించడం జరుగుతుందని దీనివల్ల మహిళలు ఉపాధి కొరకు బయటకు వెళ్లే అవసరం లేకుండా మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందని అందరూ సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన మెటీరియల్ వాడుతూ యూనిఫామ్ కుట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రంలో యూనిఫార్మ్ కుడుతున్న ఫాజియా ,అన్నపూర్ణ లో కలెక్టర్ మాట్లాడుతూ ఈ అవకాశం ప్రభుత్వం కల్పించడం వలన ఎంత ఉపాధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 53,234 విద్యార్థులకు జూన్ 12 నాటికి రెండు జతలు యూనిఫార్మ్ 1, 0 6, 4 6 8 యూనిఫార్మ్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, అడిషనల్ డిఆర్డిఓ సురేష్,డిపిఎం ఆంజనేయులు, ఏపీఎం వెంకయ్య, సీసీలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కొండమల్లేపల్లి, మే 18, మన సాక్షి:**



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ ప్రధాన రహదారి పై కొండ మల్లేపల్లి వద్ద గురువారం రాత్రి కారు ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే నాగర్ కర్నూలు జిల్లా, తెలకపల్లి గ్రామానికి చెందిన సంకెళ్ళ నారాయణ (65) కొండ మల్లేపల్లి సాగర్ రోడ్డు లో గల ఓ హెూటల్ లో భోజనం చేసి రోడ్డు దాటుతుండగా సాగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు ఢీ కొనడంతో తీవ్ర గాయలయ్యాయి. తక్షణమే స్థానికులు దేవరకొండ ప్రభుత్వాసుపత్రి కి తరలించగా వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చేర్చగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు సంకెళ్ళ బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండ మల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి పేర్కొన్నారు.

## కనుల పండువగా శ్రీనివాస కళ్యాణం.

**నారాయణపేట టౌన్, మే 18 మన సాక్షి :-**



నారాయణపేట పట్టణం శ్రీ తీర్థం ఉత్తారాధి మఠం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణం లో శనివారం శ్రీలక్ష్మి శోభన భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస కళ్యాణం కార్యాక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణ తో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ ఘట్టం తిలకించేందుకు నారాయణపేట చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్తరాధి మఠం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

**సూర్యాపేట,మే18,మన సాక్షి:**

గత మూడు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యం కారణంగా అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా సూర్యాపేట జిల్లాలో విస్తారంగా కురుస్తున్న అకాల వర్షాల మూలంగా ఐకెపి కేంద్రాలలో, వ్యవసాయమార్కెట్ లలో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసి పోయిందనిఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతుధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరికి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరారు. వరి పంటతో పాటు జిల్లా వ్యాప్తంగా పండ్ల తోటలు విస్తారంగా ఉన్నాయని ముఖ్యంగా ఇటీవల వరుసగా వస్తున్న గాలి దుమ్ముల మూలంగా మామిడి, సపోటా, బొప్పాయి, తదితర పంటలు ఈదురు గాలులకు నేలమట్టమై తీవ్ర నష్టం వాటిలిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే అధికారులను నష్టపోయిన వరి, ఇతర పండ్ల తోటల రైతుల వివరాలు సేకరించి తగిన విధంగా నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా స్పందిస్తున్నందున ప్రభుత్వ అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి నష్టపోయిన పంటలను అంచన అధికారులు వేసి ప్రభుత్వానికి అందించాలని రాతపూర్వక నివేదిక అందజేయాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను కాపాడాలని ఆయన అన్నారు. సన్న రకం దొడ్డు రకం అని తేడా లేకుండా రూ.500 రూపాయలు బోనసును వెంటనే అందజేయాలని అన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, దండ వెంకటరెడ్డి, కొప్పుల రజిత, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, ఎల్గూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయ పరిసరాల్లో పచ్చదనం కనిపించాలి.

జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎం. చంద్రశేఖర్ గౌడ్.



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, మే 18, మనసాక్షి :**

ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయ పరిసరాల్లో పచ్చదనం బాగా కనిపించాలని అదేవిధంగా ప్రజలకు అవసరమైన వనరులను కల్పించేందుకు శ్రద్ధ కనబరచాలని రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం. చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలో ఆర్టిఏ ప్రాంతీయ కార్యాలయాన్ని డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయం తోపాటు పరిసరాలను పరిశీలించారు. స్థానిక ఆర్టిఏ అధికారి వాసుతో మాట్లాడి ఇక్కడ పరిస్థితులు వనరుల కు సంబంధించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణలో బాగా పచ్చదనం ఉండాలని సూచించారు. ప్రజలకు అందుతున్న సేవల గురించి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించాలని అధికారి, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారి వాసు డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ ను పూల బొకేతో సన్మానించారు.

# నేటి నుంచి కాశీ విశ్వనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**దుబ్బాక, మే 18, మనసాక్షి :**



దుబ్బాక పట్టణంలోని లచ్చపేట రోడ్డు ఉన్న శ్రీ కాశీ విశ్వనాథ స్వామి బ్రహ్మోత్సవాలు నేడు 19 ఆదివారం నుండి రెండు రోజులపాటు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ధర్మకర్తలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా వైశాఖ శుద్ధ ఏకాదశి, ద్వాదశి రోజున కాశీ విశ్వనాథ స్వామి దేవాలయం రథోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. 19 ఆదివారం విగ్నేశ్వర పూజ, నవగ్రహారాదనా, అభిషేకం అనంతరం శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించడం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం బండ్ల బోనాలు, వీరభద్రుని ఎదురుకోలు, ఒళ్ళు బండ ప్రదర్శనలు, అగ్నిగుండాము అగ్నిప్రతిష్ట, 20 సోమవారం రోజున భద్రకాళి పూజలు, అగ్నిగుండ పూజలు, రథపూజ ఊరేగింపు, శివ పూజలు, శివ భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## కార్యకర్తలను పరామర్శించిన నాయకులు



**కూకట్ పల్లి ,మే18 (మన సాక్షి ):**

అనారోగ్యానికి గురైన పార్టీ కార్యకర్తను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు. బోయిన్పల్లి దుబాయ్ గేట్ కి చెందిన అబ్దుల్ అస్లాం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇతని తండ్రి అబ్దుల్ సత్తార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగారు. సత్తార్ కు ఇటీవల గుండెపోటు రావడంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది శనివారం తన నివాసానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బండి రమేష్ సత్తార్ ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఎప్పటి మాదిరిగా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్తార్, రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, నాయకులు రాజేందర్ డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, విజయ కాంత్ రెడ్డి, శ్రీరాములు , ఆనందబాబు, అస్లాం తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# పోలీసు అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.



**నారాయణపేట టౌన్, మే 18 మనసాక్షి :**

జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో జిల్లా పోలీసు యంత్రాంగం నిర్విరామంగా కృషి చేసినట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. శనివారం ఉదయం జిల్లా పోలీస్ అధికారులకు, స్పెషల్ పార్టీ, ఎస్బి ,టాస్క్ఫోర్స్ పోలీసులను ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబంది అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వర్తించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని తెలిపారు. జిల్లా పరిధిలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినందున జిల్లా పోలీసులను హెూంగార్డ్ ఆఫీసర్ నుండి పై స్థాయి అధికారి వరకు అందరిని ఎస్పీ అభినందించారు. ఇదే ఉత్సాహంతో జిల్లా పోలీసు సిబ్బంది బాగా పనిచేసి నారాయణపేట జిల్లాకు, తెలంగాణ రాష్ట్రా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేంద్రుడు, ఎస్బి సిఐ రామ్ లాల్, ఆర్ ఐ నరసింహ, ఎస్సై లు సునీత, శివ శంకర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ విధానాలపై ప్రశ్నిస్తే..

# వేధిస్తారా?



**విజయవాడ:** జగన్ అవినీతి, అక్రమాలపై ప్రశ్నించినందుకే తనను కిడ్నాప్ చేసి దాడి చేశారని ఎన్ఆర్ఐ వైద్యుడు లోకేశ్ కుమార్ తెలిపారు. గన్నవరం ఎయిర్పోర్టులో ఉన్న తనను సీఎం భద్రతా సిబ్బంది గుర్తుపట్టి అకారణంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛాతి నొప్పి వస్తోందని చెప్పినా పట్టించుకోకుండా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికన్ పౌరుడైన తనపై పోలీసులు, అధికారులు దౌర్జన్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించి, అమానుషంగా ప్రవర్తించిన పోలీసులపై ప్రైవేటు కేసులు పెట్టి.. వారిపై చర్యలు తీసుకునే వరకు న్యాయ పోరాటం చేస్తానని లోకేశ్ కుమార్ స్పష్టం చేశారు. సీఎం జగన్ విదేశీ పర్యటనకు వెళ్తున్న సమయానికి కొన్ని గంటల ముందు గన్నవరం విమానాశ్రయం వద్ద డాక్టర్ లోకేశ్ కుమార్ను పోలీసులు గుర్తించి నిర్బంధించారు. వైకాపా పాలన, అవినీతి, అక్రమాలు, మనీలాండరింగ్ అంశాలను ప్రధానంగా ఉటంకిస్తూ డాక్టర్ లోకేశ్ పలు వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఇటీవల అమెరికా నుంచి రాష్ట్రానికి వచ్చిన ఆయన తిరిగి అమెరికా వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎయిర్ ఇండియా విమానంలో దిల్లీకి వెళ్లి.. అక్కడి నుంచి అమెరికా తిరుగు ప్రయాణం అయ్యేందుకు టికెట్ ప్రింటింగ్ కోసం గన్నవరం విమానాశ్రయానికి వెళ్లగా..పోలీసులు నిర్బంధించారని లోకేశ్ తెలిపారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాలు తిప్పారని, ఛాతీపై బలంగా కొట్టారని ఆరోపించారు. ఈ ఘటనపై అమెరికా ఎంబసీతో పాటు ప్రధాని కార్యాలయం, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ తదితరులకు సమాచారం ఇచ్చినట్టు చెప్పారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన వ్యక్తికి ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం



**కూకట్పల్లి మే 18,(మన సాక్షి )**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ లో నివసించే నిరుపేద కుటుంబానికి చెందిన రామయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు తన అర్ధ బాగం చర్మం కాలిపోయింది. బి ఎన్ వి వై ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సహాయం చేశారు. ఇక్కడ బి ఎన్ వి వై ట్రస్ట్ చైర్మన్ బిఎన్ వీరు యాదవ్ రూ. 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన వ్యక్తి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## జోగిపేటలో ఘనంగా వాసవీ మాత జయంత్యుత్సవం...

### - ప్రధాన వీధుల గుండా భారీ ఊరేగింపు



**అందోలు, మే18, మనసాక్షి :**

జోగిపేట పట్టణంలో ఆర్యవైశ్యసంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ వాసవీ మాత జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక వాసవీకళ్యాణ మండపంలోని ఆలయం వద్ద నుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీ వాసవీమాత చిత్రపటాన్ని ఊరేగింపును ప్రారంభించారు. ఆర్యవైశ్య మహిళ సంఘం సభ్యులంతా ఒకే రంగు చీరలను ధరించి కోలాటాలు ఆడడం, డీజేలో శ్రీ వాసవీమాత పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆర్యవైశ్యసంఘం సభ్యులు ఒకే రకం కండువాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రధాన వీధుల గుండా ఊరేగింపును నిర్వహించి శ్రీవాసవీ కళ్యాణానికి చేరుకున్నారు. వాసవీమాత సందర్బంగా చిత్రపటం వద్ద పూజలు, కుంకుమార్చన, ఓడిబియ్యం కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్బంగా అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బస్వ సత్యప్రకాష్, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రాజు, మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి మంజుల , కోశాధికారి అనిత, జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ రంగ సురేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రంగ హరిప్రసాద్, బచ్చు ఆనంద్, దయాకర్, రాచకొండ సాయిబాబ, యెదిరె రమేశ్ గుప్త మాజీ మార్కెట్ చైర్మన్ మల్లిఖార్జున్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నాణ్యతలేని టెంకాయలు లడ్డు, పులిహోర భక్తులు ఆవేదన

**ఊర్కొండ, మే 18, మన సాక్షి**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో ప్రసిద్ధి చెందిన దేవాలయం ఆంజనేయ స్వామి దగ్గర టెండర్ దారులు టెంకాయలు లడ్లు పులిహోర నాణ్యత లేదని. చిన్న చిన్న టెంకాయలను సైజులు తెచ్చి దేవాలయం దగ్గర అమ్ముతున్న టెండర్దారును దేవాలయం పాలకమండలి సభ్యుడు రమేష్ నాయక్ మర్యాదపూర్వకంగా హెచ్చరించారు. ఎంతోమంది భక్తులు పాలకమండలి సభ్యులకు టెంకాయలు పులిహోర లడ్లపై ఎన్నో కంప్లీట్ లు ఇచ్చారు. మేము మీకు ఎన్నో అవకాశం ఇచ్చాము మళ్లీ అలాగే చేస్తున్నారు.మరల ఇలాంటి సంఘటన వస్తే తక్షణమే దీనిపై పాలక మండలి సభ్యులందరూ కలిసి తగు చర్యలు తీసుకుంటామని రమేష్ నాయక్ తెలిపారు. టెండర్దారులు టెంకాయలు పెద్ద సైజులో లడ్డు. పులిహోర. సరైన సైజులో చేసి భక్తులకు మోసం చేయకుండా నీతి నిజాయితీగా అమ్ముకోవాలని సూచించారు.

# ఈ విజయం తొలి అడుగు మాత్రమే

**విజయవాడ:**వివేకా హత్య కేసుపై మాట్లాడవద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల సుప్రీంకోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. షర్మిలకు ఊరటనిస్తూ... కడప కోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. పూర్తి వాదనలు వినకుండా ఒకరి వాక్ స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను ఎలా హరిస్తారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో షర్మిల సోషల్ మీడియా వేదికగా స్పందించారు. దురాత్ముల నీచబుద్ధికి దిమ్మతిరిగేలా, మాడుపగిలేలా నిన్న వివేకానందరెడ్డి హత్య



కేసులో సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని షర్మిల వెల్లడించారు. భావ ప్రకటన స్వేచ్ఛపై ఈ రాక్షస మూక చేయబోయిన దాడిని తిప్పికొట్టి ఎప్పటికైనా ధర్మపోరాటంలో న్యాయమే గెలుస్తుందని నిన్న నిరూపణ అయిందని పేర్కొన్నారు. అధికార బలాన్ని ఉపయోగించి

మూర?త్వంతో ఇలాంటి చిల్లర కుట్రలు చేసే వారికి ఈ స్టే చెంపపెట్టు అని షర్మిల స్పష్టం చేశారు. “ఈ విజయం తొలి అడుగు మాత్రమే. రాబోయే రోజుల్లో వివేకా కుటుంబానికి న్యాయం కోసం పోరాటం ఉద్ధృతం చేస్తాం. చిట్టచివరిగా విజయం, నిజం, న్యాయం వైపే ఉంటాయని చూపిస్తాం” అని షర్మిల ఉద్ఘాటించారు.

**వివేకా హత్య కేసుపై మాట్లాడవద్దంటూ కడప కోర్టు ఉత్తర్వులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన షర్మిల కడప కోర్టు ఉత్తర్వులపై నిన్న స్టే ఇచ్చిన సుప్రీం కోర్టు దురాత్ముల మాడు పగిలేలా సుప్రీం కోర్టు స్టే ఇచ్చిందన్న షర్మిల అంతిమంగా న్యాయం వైపే విజయం ఉంటుందని స్పష్టీకరణ**

# కౌంటింగ్ విధులను జాగ్రత్తగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరి చందన




**నల్లగొండ,మే 18, మన సాక్షి:**

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పై శనివారం నల్గొండ కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి చందన హాజరయ్యారు.పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ లో అధికారులు,సిఇబంది బాగా పనిచేశారని, ఇదే ఉత్సాహంతో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ టేబుల్ వద్ద పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అలర్ట్ గా ఉండాలన్నారు . కౌంటింగ్ ప్రక్రియలో ఏ చిన్న సమస్య తలెత్తిన వెంటనే ఆర్వో, ఏఆర్ఓ ల దృష్టికి తీసుకురావాలన్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్న ఎన్నికల నియమావళి కింద చర్యలు తీసుకుంటామని చెప్పారు కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే మైక్రో అబ్జర్వర్స్, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, కౌంటింగ్ సెంటర్ లోకి ప్రవేశించిన సమయం నుండి ఏఏ స్టేజీలలో ఎటువంటి పనులు చేయాలి ఎటువంటి పనులు చేయకూడదు అనే విషయాలకు సంబంధించి ట్రైనర్ బాలు వారికి విపులంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ పులిచింతల నటరాజన్, డిఆర్డిఓ నాగిరెడ్డి,నల్గొండ దేవరకొండ, హుజూర్నగర్ సూర్యాపేట, చండూరు ఆర్డీవోలు, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్ లు హాజరయ్యారు.

# వైఎస్సార్ సీపీ నాయకుడు వేమారెడ్డి మృతి

**మదనపల్లి, మే 19, మన సాక్షి:**



మండలంలోని ఎర్రబల్లె గ్రామం తూగువారిపల్లెకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు రామతాతగారి వేమా రెడ్డి (67) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఇతని కుమారుడు రవీంద్రరెడ్డి ఎర్రబల్లె గ్రామ వైఎస్సార్ సీపీ ఎంపీటీసీగా ఉన్నారు. ఆదివారం ఉదయం స్వగ్రామం తూగువారిపల్లెలో వేమారెడ్డి అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డితో పాటు జడ్పీటీసీ దంపతులు బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి, సర్పంచ్ నాగరత్న, స్థానిక నాయకులు ఈశ్వర్. రమణారెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# నిసార్ అహ్మద్ ను కలిసిన మండల వైసీపీ నాయకులు



**రామసముద్రం,మే18,మన సాక్షి:**

మండల వైసీపీ నాయకులు శనివారం మదనపల్లి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి నిసార్ అహ్మద్ కు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో తన గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, మరియు చాలా కష్టపడ్డారని కొనియాడారు. అలాగే నియోజకవర్గంలో తన గెలుపు తథ్యం అని,29000 మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో కూడా మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కొనసాగుతారని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆయన గెలుపుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జి. చంద్రశేఖర్, వైసీపీ సీనియర్ నాయకులు కలాశాల ప్రిన్సిపాల్ సదుం రవీంద్ర నాథ్, షాంషీర్ సచివాలయ కన్వీనర్లు శ్రీనివాసులు, బషీర్, ఆర్బికె చైర్మన్ క్రిష్ణమూర్తి,రాజన్న, చంద్రశేఖర్, విజయ్ రాజు, వెంకటరమణ, శంకర తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవాసవి కన్యాకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**రామసముద్రం,మే 18,మన సాక్షి:**



శ్రీవాసవికన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు భాగంగా శనివారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరసింహులు గుప్తా, మహిళా సంఘం ప్రెసిడెంట్ డి. సుబ్బలక్ష్మి, యువజన సంఘం అధ్యక్షులు జెయకుమార్, శాస్వత అధ్యక్షులు గబ్బురి సుదర్శన్ బాబు,సెక్రటరీ శ్రీనివాసులు శెట్టి,(శ్రీనివాసజ్యులరీ )వీరితో పాటు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బజారువీధిలో శ్రీవాసవి మాత కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం ఉదయం సుప్రభాతం,కన్యకలు,దంపతులుచే గంగ తెచ్చుట. స్వస్తి వాచనం కలిశస్థాపన. నవగ్రహ పూజ,అమ్మవారికి హెూమమునకు కూర్చున్న దంపతులు జి శిల్ప %ు%గబ్బురి మధుసూదన్, జి శ్రీవల్లి %ు%సురేష్ బాబు వివిధ రకాల పూజలను. పంచామృతాభిషేకం. గణపతి హెూమం, నవగ్రహ హెూమం వాసవి మాత మూలమత్రహెూమం, మృత్యుంజయ హెూమం పూర్ణహుతి,మహ్ మంగళహారతి తీర్థ ప్రసాధ వినియోగం అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చూడటానికి భక్తులు తరలివచ్చారు, మధ్యాహ్నం ఆర్యవైశ్య సంఘం వారిచే భోజన సదుపాయం ఏర్పాటుచేశారు. కార్యాక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం,మహిళా సంఘం, యువ సంఘం వారు కన్నులపండువగా నిర్వహించారు. రాత్రి బాగ్య లక్ష్మి %ు%లక్ష్మీ కాంతరాజు (చిన్ని) వారిచే పూలంగి సేవ ఉభయదార్లు ఆదేప్ప శెట్టి ఫ్యామిలీ వై తులసి%ు%హరిష్ వాసవిమాత అమ్మవారిని ఆర్యవైశ్యులు అమ్మవారిని దర్శించుకుని అమ్మ వారికి కాయ,కర్పూరం సమర్పించుకుని తమభక్తిని చాటు కున్నారు.అమ్మవారిని దర్శించుకొన్న భక్తులకు అర్చకులు శ్రీనివాస చార్లు మంగళహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈవేడుకలో పాల్గొన్నా వారు ఆదేప్పశెట్టి, సుబ్రహ్మణ్యం శెట్టి, కిట్టయ్య శెట్టి, శీనప్ప శెట్టి, రాజు,హార్డ్ వేర్ రమేష్,సురేష్ నాగేంద్ర,అనంత్ శెట్టి,ధనంజయ శెట్టి సురేష్,మణికంఠ,మధుసూదన్,బాలాజీ శెట్టి, చలపతి, శ్రీనాథ్, అయ్యప్ప,ఆర్యవైశ్య కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు ఆన్లైన్ దోస్త్ ద్వారా దరఖాస్తులు

**నల్లగొండ,మే 18,మన సాక్షి:**

నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వ) నల్గొండలో డిగ్రీ మొదటి సంవత్సరం ఆన్లైన్ దోస్త్ రిజిస్ట్రేషన్ జరుగుతున్నవని ఇంటర్ పూర్తి చేసుకున్నటువంటి విద్యార్థినీ, విద్యార్థులు నాగార్జున ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసమై ఆన్లైన్ ద్వారా దోస్త్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మొత్తం 1560 సీట్లు అందుబాటులో ఉన్నాయని, బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ లో 240 సీట్లు, బీకాంలో 420 సీట్లు, బి బి ఏ లో 60 సీట్లు, బీఎస్సీ లైఫ్ సైన్స్ లో 360 సీట్లు, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ లో బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ లో 420 సీట్లు , బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ లో 60 సీట్లు అందుబాటులో ఉన్నాయని , ఈ సంవత్సరం కొత్తగా బీకాం ఫైనాన్స్ కోర్స్ మరియు బి ఏ (ఈ హెచ్ పి) స్పెషల్ కోర్స్ అందుబాటులో ఉన్నాయని , ఫస్ట్ ఫేస్ రిజిస్ట్రేషన్ దోస్త్ వెబ్సైట్ ద్వారా ఈనెల 06 తారీఖు నుంచి 29వ తారీకు లోగా నమోదు చేసుకొని విద్యార్థులు ఈనెల 20వ తారీకు నుంచి 30వ తారీకు వరకు దోస్త్ ఆన్లైన్ ద్వారా వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవచ్చుఅని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, తెలిపారు. విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ నమోదు ప్రక్రియ మరియు ఇతర వివరాలకుకళాశాల దోస్త్ కోఆర్డినేటర్ వెంపటి శ్రీనివాసులు (9440838371), కళాశాల హెల్ప్ లైన్ సెంటర్ .టెక్నికల్ కోఆర్డినేటర్ రావిరాల.రాజశేఖర్ (9985824737) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తెలుసుకోవచ్చని తెలిపారు.

# బాసాని లాలు మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**అర్వపల్లి,మే 18,మన సాక్షి:**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాసాని లాలు మృతి పార్టీకి తీరనిలోటని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ అన్నారు.శనివారం అర్వపల్లి మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన బాసానీ లాలు మృతదేహానికి నివాళు లర్పించి పూలమాలు చేశారు. అతని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అని రెడ్డి రాజేందర్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్పుల రమేష్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ నాయకులు బైరబోయిన మహారాజు, దేవస్థానం
మజి చైర్మన్ సైదులు ముదిరాజ్, మధుగాని విక్రమ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల రాంబాబు, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గంట జయంత్ ,సోమయ్య, సాయినీ మనోహర్, మేడి సంపత్, శంకర్, షాబుద్దీన్ ,సైదులు, నాగరాజు పాల్గొన్నారు, విడివిడిగా పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



# ఘనంగా కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు

**నల్లగొండ,మే 18,మన సాక్షి:**

పట్టణంలోని బీట్ మార్కెట్ శ్రీ వాసవి ఉమామహేశ్వర రామకోటిస్తూప దేవాలయంలో శనివారం వాసవి మాత శ్రీ కన్యకా పరమేశ్వరి జన్మదినం సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఆలయ కమిటీ కన్వీనర్ పారేపల్లి శ్రీనివాస్ నిర్వాహణలో ఉదయం గణపతి పూజతో పాటు అమ్మవారికి పంచామృత అభిషేకాలు. అనంతరం పుష్పాభిషేకం కుంకుమార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ పారపల్లి శ్రీనివాస్, గుడిపాటి సత్యనారాయణ, తేలుకుంట శ్రీనివాస్, మిట్టపల్లి గోవర్ధన్, బండారి వెంకటేశ్వర్లు , ఆయిదా భానుప్రసాద్,గుండా రమేష్,గజ్వేల్ సత్తయ్య,మహిళా భక్తులు పాల్గొన్నారు

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జన్మదిన వేడుకలు

**నల్లగొండ,మే 18,మన సాక్షి:**



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జన్మదిన వేడుకలను శనివారం స్థానిక వాసవి భవన్లో ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ప్రారంభించి అమ్మవారికి అష్టోత్తరం పంచామృత అభిషేకాలు మహిళా భక్తులచే సహస్ర కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. జన్మదిన వేడుకల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు యామా మురళి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు భక్తులు వనమా మనోహర్, నల్లగొండ శ్రీనివాస్, నాంపల్లి నరసింహ, గుబ్బ శ్రీనివాస్, నల్లగొండ అశోక్, వనమా రమేష్ ,నీల వెంకన్న, మిర్యాల మహేష్, బండారు హరినాథ్, పారపల్లి వెంకన్న, పొద్దుటూరు రాజలింగం, వాసా నగేష్ ,మిట్టపల్లి వాస్తవ్ ,యామా శారద, వనమా పద్మ ,సోమ దీప్తి, మిట్టపల్లి కలమ్మ, నీల పుల్లయ్య ,శ్రీవాణి, మిరియాల రాధా ,సంఘం కీర్తి ,నీలా విమలమ్మ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# వీసీల నియామకాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

**మిర్యాలగూడ టౌన్, మే 18, మన సాక్షి:**

**జేఎన్టీయూహెచ్ వీసీగా బీసీలకి అవకాశం కల్పించాలి**

**జాజుల లింగం గౌడ్**



తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన వైస్ చాన్స్ లర్లను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సామాజిక న్యాయం పాటించి జనాభాలో 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఐదు యూనివర్సిటీ లకు వైస్ ఛాన్స్ లర్లుగా నియమించాలని కోరుతూ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు ఎమ్మెల్యే,ఎంపీ టికెట్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి నీతి,నిజాయితీ కలిగిన వారిని వీసీలుగా నియమించి విశ్వవిద్యాలయాల ప్రతిష్టను కాపాడాలని అన్నారు.బంధుప్రీతి, రాజకీయ అండదండలు ఉన్న వారిని గాకుండా ఉన్నత విలువలు గల వారిని నియమించాలన్నారు.

# గిరిజన గురుకులలో ప్రవేశాలు

**కొండమల్లేపల్లి, మే 18, మన సాక్షి:**

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల తక్షణ ప్రవేశము కొరకు 2023-24 విద్యా సంవత్సరమున పదవ తరగతిలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల అవంతిపురం, మిర్యాలగూడ నందు 23 నా బాలురకు,25 తేదీన బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా అడ్మిషన్లు తీసుకొనబడును అని నల్గొండ ప్రాంతీయ సమన్వయాధికారి కె. లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్పాట్ అడ్మిషన్ కు హాజరగు విద్యార్థిని, విద్యార్థులు ఉదయం 9.00 గంటల నుండి తమ ఒరిజినల్ టి.సి, మేమో, స్టడీ , కండక్ట్, కుల మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మరియు వాటి జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డ్, మూడు కలర్ పాస్ పోర్ట్ సీజ్ ఫోటోల తో స్పాట్ అడ్మిషన్ కి హాజరు కావాలి అని వారు తెలిపారు.

# గంట జయంత్ ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**అర్వపల్లి,మే 18,మన సాక్షి:**



రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలలో టిపిసిసి సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గంటా జయంత్ అద్భుతమైన ప్రతిభ కనపర్చినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందించారు. అర్వపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన గంట జయంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంట మల్లయ్య కుమారుడు .సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశం హైదరాబాదులో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి మంచి ప్రతిభ కనబరిచిన యువకులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, పార్టీ కార్యక్రమాలను అన్నిటిని కూడా సామాన్య ప్రజలకు చేరువయ్యే విధంగా చేసినందుకు అభినందించారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా చురుకుగా పనిచేయాలని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, గంట జయంత్, పాల్గొన్నారు

# హీరామండి

## మరువలేని అనుభవం

### మనీషా కోయిరాలతో నటించడం అదృష్టం: సోనాక్షి



ప్రస్తుతం 'హీరామండి'కు సంబంధించిన వార్తలే కనిపిస్తున్నాయి. ఇటీవల విడుదలైన ఈ సిరీస్ ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి సిన్హా తన సహనటి మనీషా కొయిరాలకు క్షమాపణలు చెప్పినట్లు వెల్లడించారు. 'నాకు మనీషా అంటే ఎంతో ఇష్టం. 'హీరామండి: ది డైమండ్ బజార్' వెబ్‌సిరీస్ మొత్తం చూసిన తర్వాత ఆమెకు క్షమాపణలు చెప్పాను. కొన్ని సన్నివేశాల్లో భాగంగా ఆమెతో దురుసుగా ప్రవర్తించాను. సిరీస్ చూశాక నేను వాటిని ఎలా చేయగలిగాను అనిపించింది. అందుకే సారీ చెప్పాను. ఆమె గొప్ప నటి. తన సహనటులను ఎంతో ప్రోత్సహిస్తారు. షూటింగ్ మొత్తం సరదాగా గడిపాం. అంత గొప్ప నటితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. మళ్లీ ఆమెతో నటించే రోజు కోసం ఎదురుచూస్తున్నా' అన్నారు. ఇక సంజయ్ లీలా భన్సాలీ గురించి మాట్లాడుతూ.. 'ఆయన దర్శకత్వంలో నటిస్తే కష్టపడాల్సిన అవసరం లేదు. సీన్‌కు ముందే అన్ని విషయాలు చర్చిస్తారు. భన్సాలీ నన్ను మెచ్చుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. ఇంత గొప్ప పాత్రను ఇచ్చినందుకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను' అని చెప్పారు.

'హీరామండి'లో సోనాక్షి ద్విపాత్రాభినయం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఆమె నెగెటివ్ ఛాయలున్న పాత్రల్లో కనిపించారు. వేశ్యల జీవితాల ఆధారంగా ప్రముఖ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ రూపొందించిన ఈ సిరీస్‌లో మనీషా కొయిరాలా, అదితిరావు హైదరి, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్ ఇతర కీలకపాత్రలు పోషించారు. దీనిపై బాలీవుడ్‌స్టార్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# హాలీవుడ్ మ్యాగజైన్‌లో దీపికా పడుకొణె



డెడ్‌లైన్స్ గ్లోబల్ డిస్‌రప్టర్స్ అనే హాలీవుడ్ మ్యాగజైన్ ప్రతీ ఏడాది.. ప్రపంచవ్యాప్తంగా వినోదరంగంలో రాణిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నటీనటుల జాబితాను విడుదల చేస్తుంది. ఇటీవలే విడుదల చేసిన ఈ ఏడాది జాబితాలో ప్రముఖ బాలీవుడ్ అగ్రతార దీపికా పడుకొణె చోటు దక్కించుకుంది. ఈ గౌరవాన్ని అందుకున్న ఏకైక భారతీయ నటిగా దీపిక నిలిచింది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దీపిక తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..కొన్ని ఆసక్తికర విషయాల్ని తన అభిమానులతో పంచుకుంది. 'నటించిన సినిమా విజయం అందుకోవాలి, బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురవాలి, పాత్ర మెప్పించాలి, సినీ ప్రియులు కథనంతో పాటు సాగిపోయేలా కథలను ఎంపిక చేసుకోవాలి, అవార్డులు ప్రశంసలు దక్కాలి, మంచి స్థాయిలో ఉండాలి..ఇలా ఇవే ముఖ్యమంటారు కొందరు నటీనటులు. నా దృష్టిలో ముఖ్యమైనవి ఏమైనా ఉన్నాయంటే అది ఒక మంచి వ్యక్తిగా ఎదగడం, మంచి వ్యక్తులతో సమయం గడపడం, సెట్‌లోని అనుభవాలను మర్చిపోలేని జ్ఞాపకాలుగా గుర్తుచేసుకోవడం. ఇవే నాకు ముఖ్యం. ఇప్పుడీ గౌరవానికి కూడా కారణం అదే అని నా అభిప్రాయం'. ప్రపంచం చాలా చిన్నదై పోయిందని నేను అనుకుంటున్నా. సినీ రంగంలోని పరిశ్రమలన్నీ ఒక్కచోట చేరి ఈ ప్రపంచానికి గొప్ప కథలు చెప్పేందుకు సిద్ధమవుతున్నాయి. మనం చెప్పే కథల వల్లే ఈ ప్రపంచంలో మార్పులు వస్తున్నాయని నేననుకోవట్లేదు. ప్రేక్షకులు మెచ్చేలా, ఆశ్చర్యపోయేలా, ఆసక్తికరమైన కథలు మాత్రమే మనం చెబుతున్నాం. అదే జరుగుతుంది కూడా'. 'ఓం శాంతి ఓం' సినిమా కోసం నేను అసలు ఆడిషన్ ఇవ్వలేదు. 2007లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రంతోనే నేను బాలీవుడ్‌కి పరిచయమయ్యా. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఏ ఆడిషన్ చేయకుండానే నన్ను ఎంపిక చేశారు.అలా మొదలైన నా ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నా'.

'బాలీవుడ్‌లోనే కాదు హాలీవుడ్‌లోనూ నన్ను ప్రేక్షకుల ఆదరిస్తున్నారు. పదేళ్ల క్రితం నేను హాలీవుడ్ సినిమాలకు ఆడిషన్ ఇచ్చా. అక్కడంతా కొత్త విధానం. అక్కడి సినిమాలోని నటనకు తగ్గట్టు నేను ఫాన్సీ యాక్టింగ్ స్కూల్లో చేరలేదు, ఇంగ్లిష్ నటనలో శిక్షణ తీసుకోలేదు. కానీ ఒక్కసారి హాలీవుడ్‌లో అడుగుపెట్టిన తర్వాత ఇంగ్లిష్ సినిమాలకి తగ్గ నైపుణ్యాలను నేర్చుకున్నట్లు చెప్పారు.

# సంగ్రామ్ భలేరావ్‌గా రణ్‌వీర్ సింగ్



సంగ్రామ్ భలేరావ్‌గా 'సింగమ్ అగైన్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నాడు బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్. రోహిత్ శెట్టి దర్శకత్వంలో రానున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. రణ్‌వీర్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను ఈ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఈ షూటింగ్ పూర్తయ్యాక అదిత్య ధర్‌తో ఓ సినిమాని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. దానికి 'ధురంధర్' అనే టైటిల్‌ని ఖరారు చేసినట్టు తెలిసింది. 'ఈ కలయికలో రానున్న తొలి చిత్రం కాబట్టి చిత్రబృందం ఈ సినిమాని ఎంతో ప్రత్యేకంగా తెరకెక్కించనుంది. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ని రాజకీయాలు, గ్యాంగ్‌వార్ నేపథ్యంలో రూపొందించనున్నారు. జూన్‌లో దీని చిత్రీకరణను మొదలుపెట్టనున్నారు' అని సన్నిహితవర్గాలు తెలిపాయి.

# పవిత్రతో చందు వివాహేతర సంబంధం

**ఆమె మోజులో పడి ఆత్మహత్య**

**భార్య శిల్ప ఆవేదన**



బుల్లితెర నటుడు చందు ఆత్మహత్యపై ఆయన భార్య శిల్ప స్పందించారు. ఐదు సంవత్సరాలుగా పవిత్రతో చందు సహజీవనం చేస్తున్నట్లు ఆమె మీడియా ముందు చెప్పారు. 'త్రినయిని' సీరియల్ వచ్చినప్పటి నుంచి వారి మధ్య వివాహేతర సంబంధం కొనసాగిందన్నారు. చందు తన వెంటపడి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని.. ప్రస్తుతం ఇద్దరు పిల్లలు ఉన్నారని ఆమె వివరించారు. గత ఐదు సంవత్సరాలుగా పవిత్ర మాయలో పడి తమను పట్టించుకోవడం మానేశాడని, ఇంటికి కూడా రావడం లేదని బాధను వ్యక్తం చేశారు. ఇంకా ఆమె మాట్లాడుతూ 'వివాహం జరిగిన తర్వాత వివాహేతర సంబంధం మూలంగా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రస్తుతం మా పరిస్థితి కూడా అలాగే ఉంది. పవిత్ర ఆకస్మిక మృతితో చందు ఒత్తిడికి గురయ్యాడు. ఇటీవల కత్తితో కోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. పవిత్ర నీ దగ్గరికి వస్తున్నా అంటూ ఇన్‌స్టాలో మెసేజ్ కూడా పెట్టారు. శుక్రవారం ఆయన ఫోన్ ఎత్తకపోయేసరికి అనుమానంతో తెలిసిన వాళ్లను అక్కడికి పంపాము. అప్పటికే ఆయన ఫ్యానుకి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డట్లు' శిల్ప చెప్పారు. తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలని శిల్ప వేడుకున్నారు.

# సూర్యకు జోడీగా బుట్టబొమ్మ



సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. 2డి ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా జూన్ తొలి వారం నుంచి అండమాన్ దీవుల్లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో పడింది చిత్ర బృందం. ఇందులో భాగంగా సూర్యకు జోడీగా పూజా హెగ్డేను ఖరారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయంపై ఆమెతో సంప్రదింపులు పూర్తయినట్లు తెలిసింది. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందనుంది. తొలి షెడ్యూల్ దాదాపు 40రోజులకు పైగా సాగనున్నట్లు తెలుస్తోంది. దీంట్లో మలయాళ నటుడు జోజు జార్జ్ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# రామోజీ ఫిల్మ్ సిటీలో మలేషియా సెట్టింగ్



శరవేగంగా పుష్ప-2 షూటింగ్ ఐటమ్ సాంగ్ కోసం జాన్వీని ఒప్పించే ప్రయత్నం అనుకున్న తేదీ ఆగస్ట్ 15న ఎలాగైనా విడుదల చేయాలని 'పుష్ప 2' టీమ్ షూటింగ్ పూర్తి చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. అందుకు తగ్గట్టే రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. అయితే ఐటమ్ సాంగ్ కోసం ఇంతవరకూ ఎవరినీ ఖరారు చేయలేదని తెలుస్తోంది. చివరకు జాన్వీ కపూర్‌ను ఒప్పించేలా డైరెక్టర్ సుకుమార్ ఉన్నట్లు టాక్. ఈ సినిమా కోసం మలేషియాలో కీలకమైన సన్నివేశాల్ని తెరకెక్కించాలనుకొన్నారు. అయితే ఇప్పుడు అంత టైమ్ లేదు. అందుకే హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీనే మలేషియాగా మారుస్తున్నారు. అక్కడ ఈ సినిమా కోసం ఓ భారీ సెట్ తీర్చిదిద్దారు. అక్కడే మలేషియాలో తెరకెక్కించాల్సిన సీన్స్ షూట్ చేస్తున్నారు. 'పుష్ప 2' షూటింగ్ ఎంత వేగంగా జరుగుతున్నా టీమ్‌ని రెండు విషయాలు ఇబ్బంది పెడుతు న్నాయని తెలుస్తోంది. ఒకటి.. ఫహద్ ఫాజిల్ ఈ సినిమాకు డేట్లు కేటాయించడం లేదు. ఈ సినిమా లో ఫహద్ కీలక ప్రాత పోషిస్తున్న సంగతి తెలిసిందే. తనపై ఇప్పటికే కొంతమేర షూటింగ్ చేశారు. అయితే మరో 15 రోజుల కాల్షీట్లు అవసరం అయ్యాయి. కానీ ఫహద్‌కు ఉన్న బిజీ కారణంగా డేట్లు కేటాయించడం లేదు. మరోవైపు ఐటెమ్ సాంగ్ చేసే హీరోయిన్ సమస్య కూడా వెంటాడుతోంది. ఐటెమ్ గాళ్‌గా ఎవరిని తీసుకోవాలన్న విషయంలో ఇంకా ఓ క్లారిటీకి రాలేదని తెలుస్తోంది. చాలామంది అగ్ర కథానాయికల పేర్లు పరిశీలించారు. కానీ ఏదీ ఇంకా ఫైనల్ కాలేదు. ఎవరూ దొరకని పక్షంలో ఈ పాటని జాన్వీకపూర్‌తో చేయాలని భావిస్తున్నారట. ఈ విషయంలో ఈ వారంలో ఓ స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఇటీవల ' 2' నుంచి టైటిల్ సాంగ్ విడుదలైంది. మరో పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.No.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.